17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 15 నవంబర్ 2023 | పేజీలు : 15

## చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం...

-ఏవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే ఫిర్యాదు చేయండి -చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది టి.వెంకటేష్





వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్14): చిన్న పిల్లలను పనిలో పెట్టు కోవడం నేరమని, ఏవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే ఫిర్యాదు చేయాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది టి.వెంకటేష్ తెలిపారు.చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళవారం గడ్డమీది గంగారంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు చట్టాల పై అవగాహనా మిగతా 3లో

# ప్రజలకు ఒకటే ఆయుధం ఓటు హక్కు

- పరిణితి చెందితేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది
- భవిష్యత్తు తలరాతను మార్చే ఓటును వృధా చేయొద్దు
- పార్టీల వైఖరి, నడవడికను గుర్తించి ఓటు వేయాలి
- అంధకారం నుంచి అభివృద్ధి వైపుగా తెలంగాణా రాష్ట్రం పరుగులు
- బీఆర్ఎస్‌తోనే వ్యవసాయం స్థిరీకరణ సాధ్యం
- రైతు బంధు దండగా అన్నవారిని బంగాళఖాతంలో పడేయాలి
- ఇబ్రహీపంట్నం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్







తుర్కయంజాల్,అబ్దుల్లాపూర్‌మెట్,యాచారం ,మేజర్ న్యూస్( నవంబర్14): తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న నాడు చాలా గందరగోళమైన పరిస్థితులు ఉండేవని, ఇయ్యాల రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి బ్రహ్మాండమైన మౌలిక సదుపాయాలను కల్పించుకున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఏర్పడక ముందు 50 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని..? తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఈ పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందనేది ప్రజలు ఆలోచించి ఓటేయాలని ఆయన ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ కేంద్రంలో, రాష్ట్రంలో 50 ఏండ్లకు పైగా పాలన చేసింది. ఆ కాలంలో ఏపాటి అభివృద్ధి జరిగిందో మీకు తెలుసు. బీఆర్ఎస్ పార్టీ 24 ఏండ్ల కింద పుట్టిందే తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం. బీఆర్ఎస్ పార్టీ మిగతా 2లో

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం... పేదలకు అండగా ఉంటాం

-మంత్రి మల్లారెడ్డి ఇక కాసుకో.. -షామిర్ పేట గిరిజనుల శాపంతో నీ అడ్రస్సే గల్లంతు
- మెడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ -మార్పు రావాలి ... కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజల బ్రహ్మరథం





షామిర్ పేట్, మేజర్ న్యూస్(నవంబర్,14):రాబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు.మంగళవారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మిగతా 3లో

## సాధించుకున్న తెలంగాణ కుటుంబం పాలయ్యింది

-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి -మహేశ్వరం గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో కిషన్ రెడ్డి
-అందెల శ్రీరాములు గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 14): అనేక పోరాటాలు చేసి ఎన్నో ఆత్మబలి దానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలన అయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రం గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి అందెల శ్రీరాములు తరపున ప్రచారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడుతూ ...గిరిజనుల నుండి తక్కువ ధరలకు భూములు తీసుకొని పెద్ద కంపెనీలకు అమ్ముకున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని అన్నారు. మిగతా 2లో

# ప్రజలకు ఒకటే ఆయుధం ఓటు హక్కు







**మొదటిపేజీ తరువాయి...** 2014లో అధికారంలోకి వచ్చిననాడు ఇక్కడ ఏదీ సరిగా లేదు. చాలా గందరగోళ పరిస్థితి ఉండె. కరెంటు లేదు. సాగునీళ్లు లేవు. మంచి నీళ్లు లేవు. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. కొత్త రాష్ట్రం, కొత్తకుండలో ఈగ జొచ్చినట్లు కొత్త సంసారం. రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు. బతుకుదెరువు లేక జనం వలస పోవుడు. ఇవన్నీ ఉండె. ఇవన్నీ పోవాలంటే పేదల సంక్షేమం జరగాలె, వ్యవసాయ స్థిరీకరణ జరగాలె అని ఆలోచించినం. ఆ మేరకు నిర్ణయాలు తీసుకున్నం. పెన్షన్‌లు తెలుగుదేశం హయాంలో రూ.70 ఉండె. తర్వాత కాంగ్రెసోళ్లు రూ.200 చేసింగ్రు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ముందుగా రూ.1000 ఇచ్చినం. ఇప్పుడు రూ.2000 ఇస్తున్నం. భవిష్యత్తులో రూ.5000 చేయాలని నిర్ణయించినం. భారతదేశంలో పెన్షన్‌లను వందల రూపాయల నుంచి వెయ్యిల రూపాయలకు తీసుకపోయిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్ర లో ఆర్థిక వనరులు పెరిగినా కొద్దీ పేదలకు ఇచ్చే పెన్షన్‌లను పెంచుతూ పోతున్నం' అని సీఎం కేసీఆర్ చెప్పారు. 'కళ్యాణలక్ష్మి మొదలు పెట్టినప్పుడు నిధులు సరిపోతయో.. లేదోనన్న భయంతోటి రూ.50 వేలు పెట్టుకున్నం. తర్వాత రూ.75 వేలు చేసుకున్నం. ఆ తర్వాత రూ.1 లక్షకు పెంచుకున్నం. విదేశాల్లో చదువుకునేందుకు సీటొస్తే ఇదివరకు డబ్బులు లేక వెళ్లే అవకాశం లేకుండె. ఇప్పుడు రూ.20 లక్షలు ఇచ్చి బయటి దేశాల చదువుకు పంపిస్తున్నం. ఎస్సీ, ఎస్టీ, బీసీ అనే తేడా లేకుండా అన్ని వర్గాల పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో విదేశాల్లో

చదువుతున్నారు. అంతేగాక ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ పెట్టుకున్నం. రంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీ ఇటీవలే మీర్‌ఖాన్‌పేటలో శంకుస్థాపన కూడా పూర్తయ్యింది. తెలంగాణ ఎక్కడి నుంచి ఎక్కడికి పోయింది..? ఎట్లున్న తెలంగాణ ఎట్లయ్యింది..? ఇవన్నీ మీరు ఆలోచన చేయాలె' అని సీఎం సూచించారు.

తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూటిగా ప్రశ్నించారు.

బావుల కాడ మీటర్లు పెట్టాలని మోదీ బెదిరించాడు. చచ్చినా పెట్టను అని చెప్పాను. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు బడ్జెట్ కట్ చేస్తా అని అంటే కట్ చేసుకో అని మోదీకి చెప్పానన్నారు .ఐదేండ్లకు రూ. 25 వేల కోట్లు మనకు వచ్చేవి కట్ చేసిండు మోదీ. అయినా కూడా నేను రాజీకాలేదు.. మీటర్లు పెట్టలేదు. 24 గంటల కరెంట్ ఆపలేదు. రేపు బీజేపోడు వచ్చి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగతడు. ఎందుకు వేయాలి మనం బీజేపీకి ఓటు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీ మంజూరు చేసింది కేంద్రం. మనం దేశంలో భాగం కాదా..? ఒక కాలేజీ అన్న మనకు ఇవ్వొద్దా..? ఇవ్వలేదు. ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల పెట్టాలని చట్టం ఉంది. ఆ చట్టాన్ని కూడా ఉల్లంఘించాడు మోదీ. నవోదయ పాఠశాలల కోసం 100 ఉత్తరాలు రాశాను. మన ఎంపీలు పార్లమెంట్‌లో గడిబిడి చేసింగ్రు. మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి. మీరు వీటిపై చర్చ చేయాలి. ఆగమాగం ఓటు వేయొద్దు. విచక్షణతో ఓటేస్తే మనకు మేలు జరుగుతది అని కేసీఆర్ తెలిపారు.అప్పుడు ఎంత మొత్తుకున్నా లాభం లేదు

పెద్ద ప్రమాదం పొంచి ఉంది. పొరపాటున కాంగ్రెస్ వస్తే అప్పుడు నేను కూడా చేసేది ఏమీ ఉండదు. కాంగ్రెస్ నేతలు ఓపెన్‌గా చెప్తున్నారు.. ఏం దాచి చెప్పట్లేదు. మేం ఓపెన్‌గా చెప్పంగ కూడా ప్రజలు మాకు ఓటేశారు. మా పాలసీ ఇదే.. ఇంప్లీమెంట్ చేస్తామని చెప్తారు. అప్పుడు ఎవడేం చేయాలి. ఎంత మొత్తుకున్నా లాభం లేదు. ప్రజాస్వామ్యంలో పరిణితి పెరిగి, ఆలోచనా శక్తితో ఏది మంచిది, ఏది చెడ్డది అని ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది మంచిరెడ్డి కిషన్ రెడ్డి సుమారు రూ. 700 కోట్లతో రోడ్లన్నీ అభివృద్ధి చేశారు. కొన్నింటిని డబుల్ చేశారు. మంచి ఎమ్మెల్యే ఉన్న వద్ద మరింత అభివృద్ధి జరగాలని కోరుకోవడంలో తప్పు లేదు. అద్భుతమైన రీజినల్ రింగ్ రోడ్డు వస్తుంది. దీంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది. కలెక్టరేట్ ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాం. కోహెడలో పండ్ల మార్కెట్ మీ నియోజకవర్గంలో వస్తున్నది. లక్ష మందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్ పరిశ్రమ కూడా ఇక్కడే వస్తుంది. ఎలిమినేడు గ్రామం లో600 ఎకరాల భూమి తీసిపెట్టాం.. పొల్యూషన్ లేని ఇండస్ట్రీ పెట్టాలని ఎమ్మెల్యే కోరారు. మీకు గ్యారెంటీగా వస్తాయి. ఎవడు ఆపిన ఆగవు. హైదరాబాద్ పక్కనే ఉంది కాబట్టి జాగ చూపిస్తే ఆ పరిశ్రమోడు కాలు మొక్కి ఇక్కడికి వస్తడు. అవన్నీ జరుగుతాయి. ఇవన్నీ జరగాలంటే కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. దళిత బంధు ఎక్కువ మోతాదులో ఇచ్చేందుకు కృషి చేస్తాను. ఇప్పటికే అన్ని ఆఫీసులు తెచ్చి పెట్టుకున్నాం. నియోజకవర్గానికి మంచి భవిష్యత్ ఉంది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అనేక రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంట వస్తున్నం. ఓటేసేటప్పుడు ఇవన్నీ బేరీజు వేసుకుని మీరు ఓటేయాలె' అని సీఎం కేసీఆర్ కోరారు.నిండుకుండలా ఇబ్రహీం పట్నం చెరువు కనిపిస్తున్నది'కిషన్‌రెడ్డి పట్టుపట్టి 36 కిలోమీటర్ల నదిని క్లీన్ చేయించారు. దేవుడి దయతో వర్షాలు పడుతుండడంతో నిండుకుండలా ఇబ్రహీంపట్నం చెరువు బ్రహ్మాండంగా కనిపిస్తున్నది. హెలీకాప్టర్ దిగుతుంటే కండ్లకు ఆనందం కలిగేలా చెరువు నిండా నీళ్లు కనిపిస్తున్నయ్. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నా. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు కృష్ణా నది నీళ్లే రావాలి. మనం కృష్ణా బేసిన్‌లోనే ఉంటం. మన వాటా కూడా అలాగే ఉంటది. దాన్ని తేవాలని చెప్పి విశ్వప్రయత్నం చేసి పాలమూరు–రంగారెడ్డి పథకం పెడితే.. 196 కేసులు కాంగ్రెస్ నాయకులు. గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టు అని.. కాలికి పెడితే మెడకు పెట్టి.. మెడకు పెడితే కాలుకు పెట్టి ఆపారు. అయినా ధైర్యంతో కొన్ని పనులు చేశాం. దేవుడి దయతో మొన్నమొన్ననే అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయి. మొన్ననే ట్రిబ్యునల్ అపాయింట్ అయ్యింది. నేనుపోయి పాలమూరు ఎత్తిపోతల పథకం స్విచ్ ఆన్ చేశాను. ఒకసారి అది వస్తే ఆటోమెటిక్‌గా మునుగోడు వద్ద రిజర్వాయర్ ఏదైతే నిండుతుందో.. దాన్ని నుంచి మీకు నీరు వస్తయ్. సుమారు లక్ష ఎకరాలు పారుతుంది. దాని నుంచి దాదాపు వంద చెరువులను నింపుకొని.. ఆ చెరువుల ద్వారా పారకం చేసుకుంటాం' అన్నారు.గవర్నమెంట్ సపోర్ట్ లేకుండా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు'రైతు అనేవాడు స్థిరంగా ఉండాలి. వ్యవసాయ స్థిరీకరణ జరగాలి. దాని కోసం ఆలోచన చేసి రైతుబంధు పథకం తీసుకువచ్చాం. ఈ పథకం ఇండియాలో లేదు. బయటి దేశాల్లో కూడా లేదు. దాన్ని పుట్టించిందే కేసీఆర్, బీఆర్ఎస్ గవర్నమెంట్. గవర్నమెంట్ సపోర్ట్ లేకుండా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు. గతంలో ఎవరూ పట్టించుకోలేదు. గతంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని చూశాం. కరెంటు, నీళ్లులేక చాలాబాధలు పడ్డాం. చెరువుల ద్వారా నీరు ఇచ్చినా నీటి తీరువా లేదు. పాత బకాయిలు రద్దు చేశాం. ఏడాదిన్నరలోనే నాణ్యమైన విద్యుత్‌ను సంపాదించి.. 24గంటలు సరఫరా చేస్తున్నాం. రైతుబంధు కింద పెట్టుబడి ఇస్తున్నాం. రైతులకు బీమా సదుపాయం సైతం వర్తింపజేస్తున్నాం. దాదాపు లక్ష కుటుంబాలకు బీమా సదుపాయం వచ్చింది. పంటలు రైతులు పండితే ఎక్కడో పోయి అమ్ముకోకుండా 7500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసి పంపుతున్నాం' అని వివరించారు.రూ.2931 కోట్లతో ఇబ్రహీంపట్నం అభివృద్ధి : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిసీఎం కేసీఆర్ సహకారంతో గత 5 ఏండ్లలో రూ.2931 కోట్లతో ఇబ్బహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. శివన్న సాగర్ ప్రాజెక్టు నుండి ఇబ్రహీంపట్నం ప్రాంతానికి సాగు, తాగునీరు ఇవ్వాలన్నారు. వెలిమినేడులో పరిశ్రమల ఏర్పాటుకు 200 ఎకరాల భూములు సిద్ధంగా ఉన్నా యన్నారు. మున్సిపాలిటీకో క్రీడల ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. ఇబ్ర హీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవానలి కోరారు. తన నియోజకవర్గంలో 23 శాతం దళితులు ఉన్నారని సుమారు 10 వేల కుటుంబాలకు దళిత బంధు అందివ్వాలని కోరారు. రంగాపూర్‌లోని అబ్జర్వేటరీ ప్రాంతంలో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల ఏర్పాటుకు సుమారు 200 ఎకరాల భూమిని సమీకరించామని తెలిపారు. కొహెడ పండ్ల మార్కెట్ నిర్మాణానికి డీపీఆర్ పూర్తి అయ్యి పనులు ప్రారంభం అయ్యాయవని త్వరలోనే సీఎం తన చేతులు మీదుగా ప్రారంభించాలని కోరారు. ప్రశాంత్ కుమార్ రెడ్డి పేరుతో మారుమోగిన సభ సీఎం కేసీఆర్ సభ ప్రాంగణంలో నాయకుల పేర్లు చదువుతుండగా ప్రశాంత్ కుమార్ రెడ్డి పేరును సీఎం కేసీఆర్ పలకగానే సభా ప్రాంగణం ఈలలు, కేకలు, చప్పట్లతో దద్ధరిల్లింది. ఒక నిమిషం పాటు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని సైతం ఆపాల్సి వచ్చింది. ప్రశాంత్ కుమార్ రెడ్డికి యూత్, ప్రజల్లో ఉన్న క్రేజ్‌ను చూసి కేసీఆర్ కాసేపు ఆవాక్కయారు. ప్రజల్లో ప్రశాంత్ కుమార్ రెడ్డికి ఉన్న ఆదరణను చూసిన కేసీఆర్ ఆయనను స్వయంగా ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కేశవరావు, మాజీస్పీకర్ మధు సూదనచారి, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాధించుకున్న తెలంగాణ కుటుంబం పాలయ్యింది

**మొదటిపేజీ తరువాయి...** తన ఫామ్ హౌస్ చుట్టూ కాలుష్యం పెరుగుతుందని ఫార్మ కంపెనీలను కందుకూరుకు మళ్ళించారని ఫార్మా కంపెనీలు వస్తే కందుకూరు ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డి ఫార్మా కంపెనీని అడ్డుకుంటానని చెప్పి బీఆర్ఎస్ పార్టీలో చేరి అట్టి విషయాన్ని విస్మరించారని ఎద్దేవా చేశారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ నాయకులు భూదందాలకు పాల్పడుతున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్య మంత్రి అన్యాయం చేస్తున్నారని యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేసీఆర్ వాళ్ల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చి పేద పిల్లలను విస్మరించారని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు వాతలు పెట్టాలని అన్నారు. మజ్లీస్ పార్టీ మన ప్రాంత పశువులను దొంగతనంగా ఎత్తుకుపోయి పశువుల మాంసాన్ని విదేశాలకు సరఫరా చేస్తున్నారని,బీఆర్ఎస్ ను మజ్లీస్ ను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లీస్ పార్టీలు ఒకటేనని తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం మహేశ్వరం ప్రజలు మజ్లిస్ ను అడ్డుకోవాలని కిషన్ రెడ్డి అన్నారు. మహేశ్వరంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవి బిజెపి ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆర్డినెన్సు రద్దు చేసి గిరిజన బిడ్డలకు, పేద ప్రజలకు పంచిపెడతామని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి అభ్యర్థి అద్దెల శ్రీరాములను భారీ మెజారిటీతో గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బస్వ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, కొలను శంకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి నాయకులు మాసారం చంద్రయ్య గౌడ్, ఆయిల యాదయ్య గౌడ్, దేశ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మాధవాచారి, మహేశ్వరం ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యాదిష్, కుండే వెంకటేష్, బుగ్గని శంకర్, సురేష్, రఘుపతి, శ్రీశైలం, మనోహర్, నీలా రవి నాయక్,మోహన్ నాయక్, దేవేందర్ నాయక్, రవి నాయక్, గిరిజన సోదరులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ రావాలి

★ గడప గడప విస్తృత ప్రచారంలో జడ్పీటీసి బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14): మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని జడ్పీటీసి బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాదాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పథకాలతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితా రెడ్డి చేపట్టిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. గ్రామాలలో సబితా ఇంద్రా రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమలు చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరినట్లు ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జయేందర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్అనేగౌని పాండు గౌడ్, యూత్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి నాయకులు సదానంద్ గౌడ్, ఢిల్లీ శ్రీధర్, సర్పంచ్ మంద సాయిలు రైతు సంఘం అధ్యక్షులు కృష్ణ రాంభూపాల్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ రైపాకు ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుయ్యని సామయ్య, మాజీ సర్పంచ్ కుతురు జంగారెడ్డి, సదానంద్ గౌడ్, సీనియర్ మహేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బాలురెడ్డి, గుల్వి జైపాల్, నగేష్, అరిగే నరేందర్, మంద కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం...

మేడ్చల్ కాంగ్రెస్
ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్



మొదటిపేజీ తరువాయి...

షామిర్ పేట్ మండలం పొన్నల, బొమ్మరాశి పేట,బాబా గూడ,లాల్ గాడి మలక్ పేట,అలియబాద్, మురారి పల్లి,తుర్కపల్లి, యాడారం, మజీద్ పూర్ లలో నిర్వహించిన గడప గడప కు కాంగ్రెస్,అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి,నక్కా ప్రభాకర్ గౌడ్ లతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని పేదల భూములకు రక్షణగా ఉంటూ, ఆ పేదలకు మేము అండగా ఉంటామని పేర్కొన్నారు. నీవు నమ్మించి మోసం చేసిన షామిర్ పేట్ మండల గిరిజనుల ఉసురుతో నీ అడ్రస్ గల్లంతైదని,ఇక కాసుకో మల్లారెడ్డి ఈ పాపం ఊరికే పోదని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టలేదని అలాంటి నయవంచన చేసిన ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. రాష్ట్ర నాయకుడునక్కా ప్రభకార్ గౌడ్ మాట్లాడుతూ... ఇక్కడి ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి ధన దాహం,భూ దాహం,అధికార దాహం తప్ప మరేమీ లేదని ఇలాంటి అవినీతి, అక్రమాల మల్లా రెడ్డి ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని, ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ మల్లారెడ్డి కి,అక్కడ మల్కాజిగిరి లో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కి డిపాజిట్ గల్లంతైదని అన్నారు. ఇక్కడ గిరిజన పేద కుటుంబాలను నమ్మించి మోసం చేసిన మల్లారెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మాట్లాడుతూ... డబ్బులతో మేడ్చల్ ప్రజలని కొనలేవని, నీ జిమ్మిక్కులు నియోజక వర్గ ప్రజలకు తెలుసని,మాయ మాటలు చెప్పి డబ్బు ఆశతో పార్టీ లోనే ఉండాలని, విడతల వారిగా ఎన్ని డబ్బులిచినా తీసుకుంటున్నారని అది వారికి చెందాల్సిన డబ్బులేనని అన్నారు.అధికార దాహంతో ప్రజా ప్రతినిధులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నావని, అలాంటి బెదిరింపు లెన్నో ఉద్యమంలో వారు చూశారని,ఐనా ఎలా తిప్పికోట్టారో నా ఎన్నికల్లో చూస్తే అర్థం కాలేదా...!అని అన్నారు. ఈ సారి ప్రజలు అంతకంటే ఎక్కువ క్రాస్ ఓటింగ్ తో నీ అహంకారానికి గట్టి దెబ్బ కొడతారని పేర్కొన్నారు. షామిర్ పేట్ మండల గ్రామాల ప్రజలు అడుగడుగునా మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి అనే నినాదం తో ఈ ఎన్నికల ప్రచారంలో మహిళలు,యువత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారటీల కరపత్రాలు తీసుకొని ఇంటిఇంటికి అందించి ప్రచారం చేయడం గమనార్హం అని చెప్పాలి, కీసర మండలంలోని యాదగర్ పల్లి గ్రామస్తులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,నక్కా ప్రభాకర్ గౌడ్ అభిమానులు దారి పొడుగునా పాల్గొన్నారు,అలాగే కాంగ్రెస్ పార్టీ ఎ – బ్లాక్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ముజీబ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి,పార్టీ నాయకులు సిరి సాదుల బిక్షపతి, మేకల మహేందర్ యాదవ్,సీనియర్ నాయకులు కంఠం కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ అనుబంధ కమిటీల ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శిలు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

★చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది టి.వెంకటేష్

మొదటిపేజీ తరువాయి...

సదస్సుకు ఆయన డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది పి.రాముతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరంగా పరిగనిస్తారని, వారిని చదువు కోవటానికి బడికి పంపాలి పనికి కాదని, ఎవరైనా తల్లిదండ్రులు పనికి పంపితే వెంటనే టీచర్స్‌కి చెప్పాలని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు పరిచయం లేని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లల రక్షణ కొరకు చట్టాలు ఉన్నాయని, కోర్టులు వారి హక్కుల కొరకు పనిచేస్తున్నయని, వారికై నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (చిన్న పిల్లల కొరకు న్యాయ సేవలు మరియు రక్షణ) స్కీం, 2015 అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఈ చట్టం ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా వారి ఇబ్బందుల పరిష్కారం కొరకు న్యాయ సేవా అధికార సంస్థలు పని చేస్తున్నాయని, ఏదైనా సమస్య ఎదురైతే టీచర్స్ ద్వారా న్యాయ సేవా అధికార సంస్థ ను సంప్రదించాలని తెలిపారు. చిన్న పిల్లల వివాహ నిషేధ చట్టం గురించి వివరిస్తూ ఆడపిల్ల వయసు 18 సంవత్సరాలు లోపు పిల్లవాడి వయసు 21సంవత్సరాలు లోపు ఉంటే బాల్య వివాహం అవుతుందని అది చట్టం ప్రకారం నేరం అవుతుంది ఆలా ఎవరు అయినా బాల్య వివాహం చేస్తే చేసిన వారు మరియు వివాహం చేయించిన వారు కూడా చట్ట ప్రకారం నేరస్తులు అవుతారని తెలిపారు.మైనర్ బాలికల రక్షణ




కొరకు ఫోక్సో చట్టం వచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కళాశాల ప్రిన్సిపాల్ నర్సిములు, టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం ఆగం-ఆగం చేసింది

- కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి డాక్టర్ సెమిమా వెల్లడి



మీడియా సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం అన్ని రంగాలలో అవినీతి అక్రమాలకు పాల్పడి అందనంత మేరకు దోచుకున్నారని, ఇక ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిపోయిందని ఏ. ఐ. సి.సి(ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ)చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సెమిమా పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని కొడంగల్ రోడ్డు మార్గం లో ఉన్న ఎస్వీఆర్ గార్డెన్ లో సోమవారం సాయంత్రం తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డితో కలిసి ఆమె మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సెమిమా మాట్లాడుతూ... కేసీఆర్ కుటుంబం ఎక్కడ దొరికితే అక్కడ అవినీతికి పాల్పడ్డారనిముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని,ఆ ప్రాజెక్ట్ తో ఇప్పుడు సాగునీరు, త్రాగు నీరు లేదని ఆమె మండిపడ్డారు.వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయలేదని, దళిత బంధు పథకం విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ఇందులో ఎమ్మెల్యేలు వాటాలు తీసుకున్నారని ఆమె అన్నారు. బీఆర్ఎస్ పార్టీ,బీజేపీ, ఎం.ఐ.ఎం పార్టీలు ఒక్కటే అని,ఆ పార్టీలను నమ్మవద్దని ఆమె పేర్కొన్నారు. తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఎంతో మంచివారు అని,ఆయన ను గెలిపించి అభివృద్ధి సాధించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేతలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని, కేసీఆర్ పాలన మొత్తం మోసంతోనే కొనసాగుతుందని ఆయన అన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటి అనేది చూపిస్తానని ఆయాన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు జరుపుతామని, కాంగ్రెస్ పార్టీ ఉంటేనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని ఆయన అన్నారు. గ్రామాలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఛీ కొడుతున్నారని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కల్వ సుజాత, నేతలు:లక్ష్మరెడ్డి, రాకేష్, బందెప్ప, రియాజ్, మహిళ నాయకురాళ్లకు: మధులత శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం



నవీన ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 14): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా నాన్నను ఆశీర్వదించి గెలిపించండి



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః అసెంబ్లీ ఎన్నికల్లో మా నాన్న ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ చెయ్యి గుర్తుకు ఓటు వేయించాలని ఆయన కుమార్తె అనన్య తెలిపారు. మంగళ వారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని మోమిన్ పేటలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడవాలంటే చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మా నాన్నను ఆశీర్వదించాలని ఆమె కోరారుత. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాష్ గౌడ్, ఉప సర్పంచ్ నరేష్, శ్రీనివాస్ రెడ్డి, ఏ రాజ్ పాషా, అరుణ్, ప్రభాకర్, చెన్నబ్బాయ్, లక్ష్మణ్, అభి, శ్యాం, ఆనంద్, సామెల్, శంకర్, ఏవన్, సుదర్శన్, ఆమెన్ మజ్జు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



మోరంగపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం.

మోమిన్ పేట మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః మోమిన్ పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులై బాలల దినోత్సవ సందర్భంగా వారు విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ పిజి మల్లయ్య మాట్లాడుతూ... విద్యార్థులు బాగా కష్టపడి చదివి గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ బదిలీ అయిన సందర్భంగా ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్చయ్య సుభాన్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

**-అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి -మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ**

**-కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి గొసపడొద్దు -నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజాఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కౌకుంట్ల, నవులాయపల్లి, హస్తేపూర్, వెంకన్నగూడ, అంతారం, కుమ్మెర, మల్కాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని, తనను మరోసారి ఆశీర్వాదించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేయాలని తెలిపారు. పార్టీల పేరుమీద, కులాల పేరు మీద, మతాల పేరుమీద కొట్లాటలు పెట్టి హత్య రాజకీయాలకు తెర లేపింది బీజేపీ అని అలాంటి పార్టీలా ఊరసవెల్లిలా నాయకులను నమ్మొద్దన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ 3వ సారి అధికారంలోకి వస్తుందని, కోట్ల రూపాయాల నిధులతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గతంలో ఎన్నాడులేని విధంగా బీఆర్ఎస్ పాలనలో పల్లెలన్ని ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు విని మోసపోయి గోసపోవద్దని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పుతున్నారని, పేకాట క్లబ్‌లు, జూదపు గృహాలు, భూదందాలు, మరణాయుదాలు, మనుషులను చంపినందుకా, హత్య రాజకీయాల వెనుక ఉన్నది ఎవరో చేవెళ్ల ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ 6గ్యారంటిలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని విమర్శించారు. నాపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు మరోసారి అవకాశం ఇచ్చారని తనను గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇస్తే సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె





శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, దేవర కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు నాగార్జున్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి, సర్పంచులు వెంకటేష్‌గుప్తా విజయలక్ష్మినర్సింలు, ఎండీ జహంగీర్, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, నరహారిరెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ గని, వార్డు సభ్యులు మల్లేష్, హరీష్, రాములు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు శేఖర్, బీఆర్ఎస్, చేవెళ్ల పట్టణ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, నాయకులు సామ రంగారెడ్డి, సామ విఠల్‌రెడ్డి, మద్దెల చింటు, మద్దెల జంగయ్య, మంగలి యాదగిరి, రమేష్‌గౌడ్, రాముగౌడ్,స్వామిగౌడ్, కుంచం కుమార్, మంగలి శ్రీను తదితరులు ఉన్నారు.

## మీ బిడ్డగా వస్తున్నా..ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**- బీఆర్ఎస్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) : మీ మేలు కోరే బిడ్డగా మీ ముందుకు వస్తున్నా.. ఒక్క సారి తనను ఆశీర్వధించి చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని షాద్‌నగ ర్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22,23వ వార్డులలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆద్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ప్రతి ఇంటికీ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సంధర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, కేజీ టు పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం కేసీఆర్ తనకు ఇష్టం వచ్చిన హామీలను ఇస్తూ, పదేళ్లలో ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని, మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజలు ఈ సారి ఎన్నికల్లో ఆలోచించాలని, ప్రజా శ్రేయస్సు కోసం పని చేసే కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటును అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెంది తిరుపతి రెడ్డి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కోన దేవయ్య, నల్లమోని శ్రీధర్, బస్వంఅప్ప, మన్నె రవి, నీరటి వాసు, నందు, అనిల్, సతీష్, లడ్డు, అర్జున్ లక్ష్మన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో పాల్గొన్న కమిషనర్ బీ.శరత్‌చంద్ర బీజేఎంసీలో

## సమస్యల పరిష్కారానికి చొరవ : కమిషనర్ బీ.శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కమిషనర్ బీ.శరత్ చంద్ర అన్నారు. వాటర్ లైన్ మెన్స్, ఎలెక్ట్రిషియన్లతో కార్యాలయ సమావేశ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో తాగునీటి సరఫరా నిర్ణిత షెడ్యూల్ ప్రకారం జరుపాలన్నారు. తమ సంబంధించిన డివిజన్లలో లీకేజీల మరియు విది లైట్లు రిపేర్లు 24 గంటలలో చేయాలన్నారు. రోజువారీ విధి నిర్వహణలో తమ సంబంధిత ఏరియాలో తిరుగుతూ సమస్యలను గుర్తించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయవలెను. ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన, సమయపాలన పాటించకున్న మరియు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయినా వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, వాటర్ లైన్ మెన్స్, ఎలెక్ట్రిషియన్లు పాల్గొన్నారు.

# అడుగడుగునా నీరా'జనం'

**- పదేండ్లలో జరిగింది అభివృద్ధి కాదు..అవినీతి**

**-సుస్థిర ప్రభుత్వం కావాలంటే భాజపా రావాలి :**

**- బిఆర్ఎస్‌ను తరిమికొట్టాలి రాబోయేది బీజేపీ ప్రభుత్వమే**

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సాగనంపాల్సిన సమయం ఆసన్నమైంది.! బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి**







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 14):ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ బస్తీలో అంతర్గత, ప్రధాన రహదారులు వెంబడి మంగళవారం రోడ్డు షోలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై విమర్శలు గుప్పించారు.దారి పొడవునా జనం నీరాజనాలు పట్టారు.దారి పొడవునా బారులు తీరిన ప్రజలకు తోకల శ్రీనివాస్ రెడ్డి ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ ముందుకు సాగారు.ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.ఎన్నికల్లో కమలం పువ్వుకు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...సుస్థిర ప్రభుత్వం కావాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు.కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఓటు వేసేముందు రాజేంద్రనగర్ ప్రజలు,యువత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ఒక్కసారి ఆలోచించాలన్నారు.భారీ మోజరిటీతో తమను గెలిపిస్తే ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఏర్పడేది బీజేపీ ప్రభుత్వమేనని, రాష్ట్ర ప్రజలు డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని తెలిపారు.రాజేంద్రనగర్ లో తన గెలుపు ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆత్మవిశ్వాసంతో కొట్లాడతాను. రాజేం ద్రనగర్ ప్రజల కోసం పోరాడతానని స్పష్టం చేశారు.ప్రజలు బీజేపీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సాగనంపాల్సిన సమయం వచ్చిందని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టం కట్టాలన్నారు.బీఆర్ఎస్, మజ్లిస్ దోస్తీతో మైనార్టీలకే నష్టమన్నారు. ముస్లింలను కేసీఆర్ ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఆయన విమర్శిం చారు.పదేండ్ల నుంచి రాజేంద్రనగర్ లో అభివృద్ధి జరగలేదని,అవినీతి జరిగిందని,నాలుగోవ సారి అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత అన్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేను ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. రాజేంద్రనగర్ నియోజ కవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ రోడ్ షోలో చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మాల్లారెడ్డి, బొక్క బాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమురయ్య,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,జయానంద్ రెడ్డి,రాచూరి రాజశేఖర్, సుధాకర్,అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్,వెంకటేష్,సాయి యాదవ్, కిరణ్ చారి,మిద్దెల ఉపేందర్ రెడ్డి,సరితా రెడ్డి, విజయలక్ష్మి, రాహుల్, బిరాధర్ శంకర్ చౌహాన్, మ్యాడం రాము,నల్లింగ్ రమేష్,కిషన్ గైక్వాడ్,విజయ్ రావుత్,అరుణ్ యాదవ్, సతీష్,రాములు,ముఖేష్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14): భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను పుర స్కరించుకుని మంగ ళవారం బాలల దినోత్సవ వేడుకలను శ్రీ నికేతన్ హైస్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కార్యదర్శి డాక్టర్ మట్ట శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... చదువుకుంటేనే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో వివిధ సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పే ఫేక్ హామీలను నమ్మవద్దు, మోసపోవద్దు

● తాండూరులో దొంగలందరు ఏకమై రాజకీయ కుట్రలు చేస్తున్నారు ● బయటివాడిని నమ్మవద్దు-ఆగం కావద్దు ● తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి



ప్రజా ఆశీర్వాదా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే.



తాండూరు మేజర్ న్యూస్(నవంబర్ 14)ః కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పే ఫేక్ హామీలు,జూటమాటలను నమ్మి ఎవరు మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం లోని భేల్కంపల్లి, ఎంకెపల్లి, మల్రెడ్డి పల్లి, అగ్గనూర్, లక్ష్మీనారాయణ పూర్, తదిత ర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నాడు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలతో కలిసి ధూమ్-ధామ్‌గా నిర్వహిం చారు. తాండూరు ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నట్లు, రెండేళ్ల కాలంలోనే 1670 కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్ట డం జరిగిందని ఆయన అన్నారు. మునుముందు కూడా ఎన్నో అభివృద్ధి పనులు సాధిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్దాలు చెప్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని,కర్ణాటక రాష్ట్రంలో ఘోరమైన పరిస్థితి ఉన్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొందరు దొంగలందరు ఏకమై నన్ను దెబ్బ తీయడానికి కుట్రలు పన్నుతున్నారని వారి కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజల ను కోరారు.బయట నుండి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని నమ్మవద్దని, ప్రతిఒక్కరికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో అండగా ఉంటానాని ఆయన పేర్కొన్నారు. నేను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోరారు. వివిధ గ్రామాలకు ఎమ్మెల్యే వెళ్ళినపుడు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పట్టారు.ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఎమ్మెల్యే కు జైజైలు పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు:కరణం పురుషో త్తం రావు, యాలాల్ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్,నేతలు:సిద్రాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, తిమ్మాయిపల్లి కృష్ణ, అగ్గనూర్ భీమయ్యా,బెర్కం పల్లి యాదప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి

## ఎన్నికల పరిశీలకులు - వ్యయ పరిశీలకులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవ హరించాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వా గార్గ్, అమన్ మిట్టల్, వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనా, నాగే బాలాసాహెబ్ బాపూరావు, జిల్లా పోలీస్ అబ్జర్వర్ నేహా యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాధారణ ఎన్నికలు 2023 నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు సువిధ లో లాగిన్ అయితే నిబంధన లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తుందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా వస్తున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలి స్తూ, నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు జారీ చేసేలా చొరవ చూపనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటకూడదని అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలని ఎన్నికల కు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అలాగే ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు సమావేశంలో అబ్జర్వర్ల దృష్టికి తీసుకురాగా ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా నోట్ చేసుకొన్నారు. ఈ మేరకు వారు సమావేశంలో తెలియజేసిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎన్నికల అధికారులు, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస ప్రత్యేక బస్సులను వినియోగించుకోవాలి



పీర్జాదిగూడ, మేజరన్యూస్ (నవం బర్ 14)ః భక్తులకు అతి పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దివ్యదర్శనాల కోసం టిఎస్ఆర్టిసి చెంగిచెర్ల డిపో నుండి 7 ఆలయాల దర్శనం కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు సద్విని యోగపరుచుకోవాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో మంగళవారం మాట్లాడుతూ భక్తులకు పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దివ్యదర్శిని-1 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 19, 26 తేదీలలో ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు 1, కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, 2, చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, 3, అలియాబాద్ రత్నాలయం, 4, మేడ్చల్ బద్రీనాథ్ ఆలయం, 5, వర్గల్ సరస్వతి ఆలయం, 6, కొమురవెల్లి మల్లన్న దేవాలయం, 7, కొండపోచమ్మ ఆలయాల దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆలయాలకు వెళ్లే భక్తులకు పెద్దలకు ఒక్కొక్కరికి రూ. 500 పిల్లలకు రూ. 300 చొప్పున చార్జి ఉంటుందని తెలిపారు.

ఉదయం 7.30 గంటలకు చెంగుచెర్ల బయలు దేరి ఉప్పల్ రింగ్ రోడ్, ఉప్పల్ డిపో, మేడిపల్లి, నారపల్లి, అన్నోజిగూడ నుండి ఘట్ కేసర్ మీదుగా కీసరగుట్ట వెళ్లనున్నట్లు తెలిపారు పట్టణం, కాలనీ, గ్రామాల నుండి 30 మందికి పైగా భక్తులు ఉన్నచో వారు ఉన్న చోటు నుండే బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పుణ్యక్షేత్రాల దర్శనం చేసుకోవడానికి ఆన్లైన్ బుకింగ్ టిఎస్ఆర్టిసి వెబ్ సైట్ లో టూరిజం ను సందర్శింలో వివరాలు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. టిఎస్ఆర్టిసి ఆన్ లైన్. ఇన్ లో స్పెషల్ బస్సుల కోసం బుక్ చేసుకోవాలని కోరారు వివరాలకు 79892 94648, 91110 505 820 లను సంప్రదించాలని కోరారు. ప్రత్యేక బస్సుల సౌకర్యం కోసం సూచనలు తెలియజేయాలని చెప్పారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కుల్కచర్ల మండల విద్యార్థుల ఎంపిక



క్రీడాకారుడు చరణ్.

క్రీడాకారుడు అఖిల్.



కుల్కచర్ల,రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 14 )ఃకుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి తిర్మలాపూర్ గ్రామానికి చెందిన టి.చరణ్ కుమార్ గౌడ్, పరిగి పల్లవి కళాశాల విద్యార్థి ఇప్పాయి పల్లి గ్రామానికి చెందిన జంగం.అఖిల్ గౌడ్ గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఎంపికయ్యారు. సిద్ధిపేటలో ఈనెల 11,12 తేదీన జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలో రంగారెడ్డి బాలుర జిల్లా జట్టు మొదటిస్థానం సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి,వ్యాయమ ఉపాధ్యాయుడు క్రిష్ణా రెడ్డి అభినందించారు.

# ఘనంగా బాలల దినోత్సవం



పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 14): మండల పరిధిలోని పాత కొడంగల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహి ంచి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

# కుల్కచర్ల కేవీబీవీలో

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



విద్యార్థులు ఉపాధ్యాయుల మారిన వేళ.

కుల్కచర్ల,రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 14 )ఃవిద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని,పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఫలితాలు పొందుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు వారికి కేటాయించిన తరగతులలో చక్కగా విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 14): మీ కష్టసుఖాల్లో పాలుపంచుకున్న... ఆస్తులమ్మి సైతం సేవ చేశా, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి మీ బిడ్డకు ఎమ్మెల్యే అయ్యే అవకాశం కల్పించింది, ఎమ్మెల్యేగా గెలిపిస్తే నా గడపకు మీరు కాదు మీ గడపకు నేను వచ్చి సేవా చేస్తా, కరోనా కష్టకాలంలో కనిపించని బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు తగిన బుద్ది చెప్పి తనకు అండగా నిలిచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండని అవుశాపూర్, అంకుశాపూర్, మర్పల్లిగూడలో నిర్వహించిన రోడ్‌షోలో మేడ్చల్ బీజెపి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ప్రజలను కోరారు.

సూర్య

బుధవారం
15 నవంబర్ 2023

# కడ్తాల్ మండలంలో ఎక్సైజ్ అధికారుల ముమ్మర తనిఖీలు

**-మైసిగండి సమీపంలో 37 మద్యం బాటిళ్ళతో కూడిన సంచి పడేసి పరారైన గుర్తుతెలియని వ్యక్తి -ఫంక్షన్‌లు జరిగితే విధిగా అనుమతి తీసుకోవాలన్న స్టిక్కర్లు అంటించి ప్రజలకు అవగాహన -వివరాలు వెల్లడించిన ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కడ్తాల్ మండలంలో ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మైసిగండి దేవాలయ సమీపంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు తెలిసిన గుర్తుతెలియని వ్యక్తి 30 ఓ.సి బ్రాండ్‌కు చెందిన 180 ఎం.ఎల్ క్వాంటిటి గల 30 బాటిళ్ళతో పాటు 375 ఎం.ఎల్ క్వాంటిటి కలిగిన 7 రాయల్ స్టాగ్ బ్రాండ్ బాటిళ్ళతో కూడిన సంచిని పడవేసి పరారైనట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లోని ఫంక్షన్‌హాళ్ళు, ఫాం హౌజ్‌లు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఎవరైనా ఫంక్షన్లు, శుభకార్యాలలో మద్యం సరఫరా చేయాలంటే విధిగా ఈవెంట్ అనుమతి తీసుకోవాల్సి వుంటుందని , ప్రభుత్వ నిబంధనలు , ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహించినా , ఎక్కువ మొత్తంలో మద్యం నిల్వ వుంచినా, సరఫరా గావిస్తున్నట్లు గుర్తించినా వారిపై ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో కఠినచర్యలు తప్పవని సి.ఐ హెచ్చరించారు. మైసిగండి దేవాలయ సమీపంలోని దుకాణ యజమానులు, ప్రజలకు ఈవెంట్ అనుమతి విసయంపై అవగాహన కల్పించి అందుకు సంబంధించి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన స్టిక్కర్లు అతికించడం జరిగిందని సి.ఐ వివరించారు. ఆయాచోట్ల నిర్వహించిన తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్.ఐ, సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు.

# ఎర్రోళ్ల జగన్‌కు నవీన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదు..!

**అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాలి కానీ వ్యక్తిగత విమర్శలు తగదు : బిఆర్ఎస్ నాయకులు పెంటనోళ్ల గణేష్, దేశాల జైపాల్**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్14): కాంగ్రెస్ కార్యకర్త ఎర్రోళ్ల జగన్‌కు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని, స్థాయిని మరిచి నవీన్‌రెడ్డిపై జగన్ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు పెంటనోళ్ళ గణేష్, జంగగళ్ళ కృష్ణయ్య, దేశాల జైపాల్‌లు హితవుపలికారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ కార్యకర్త ఎర్రోళ్ల జగన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జడ్పి మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులు కొత్తూర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్త జగన్‌కు జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డిని చోటా నయీమ్ అని సంబోధించడం సరైనది కాదన్నారు. నవీన్‌రెడ్డి గురించి ఎర్రోళ్ల జగన్‌కు ఏం తెలుసని, ఎర్రోళ్ల జగన్ ఏ పార్టీలో ఉన్న వసూళ్ల రాయుడేనని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మార్పీఎస్‌లో ఉండి భూమిని కబ్జా చేస్తే ఆ సంఘం నుండి తరిమేయేడంతో అతడు బీఎస్పీలోకి వెళితే అతనిపై తాము ఫిర్యాదు చేయగా అందులో నుంచి కూడ తరిమేసినట్లు ఎద్దేవా చేశారు. జగన్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ కచ్చితంగా ఓడిపోతుందని గణేష్ జంగ గళ్ళ కృష్ణయ్య,దేశాల జైపాల్‌లు జోష్యం చెప్పారు. ఎర్రోళ్ల జగన్‌కు నవీన్‌రెడ్డి చెప్పులు తుడిచే స్థాయి తప్ప, ఆయన్ను విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. ఇంకోసారి నవీన్ రెడ్డిని విమర్శిస్తే జగన్ నాలుక ఉంటుందో లేదో చూసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఎవరు ఏం చేసినా షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలని వ్యక్తిగత విమర్శలు సరికాదని అన్నారు. ఇప్పటికైనా జగన్ మారకపోతే బిఆర్ఎస్‌తో కలిసి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, ఎంపిటిసి రాజేందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మామిడి దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, నాయకులు బ్యాగరి రాజు, కర్రోళ్ళ లక్ష్మయ్య, చెక్కల సత్తయ్య, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ఇంటింటికి బిజెపి ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః మణికొండ మున్సిపల్‌లో బిజెపి పార్టీ కార్యకర్తలతో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని పంచవటి కాలనీ, సాయి లక్ష్మీకాలనీలో బిజెపి నాయకులు వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, కౌన్సిలర్ వందన, కో అప్షన్ మెంబర్ లక్ష్మీ, నాయకులు పి.సత్యనారాయణ, రాఘవరెడ్డి, శంకర్‌సింగ్, వేణు, నర్సయ్య చారి, నర్సింగ్‌రావు, ఇంద్ర, అనిత, సంగీత, జ్యోతి, సీమ, యాదయ్య, వెంకటాచారి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే శంషాబాద్ అభివృద్ధి సాధ్యం కస్తూరి నరేందర్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్ ఆద్వర్యంలో మండల పరిధిలోని పెద్దగోల్కోండ, చిన్నగోల్కోండ, హమీదు ల్లానగర్, బహదూర్‌గూడ, పోశెట్టిగూడ, రషీద్‌గూడ, సంగిగూడ, గ్రామాలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముధిరాజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతు... శంషాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమే గత పదేళ్లుగా శంషాబాద్ అనుకున్న స్థాయిలో అభివద్ధి చెందక పోవడానికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం మాత్రమేనని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభిజవద్ధి చెందుతాయి అందుకని మీరందరు ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెక్కల ఎల్లయ్య, మహేందర్, కోటేశ్వర్, చంద్రశేకర్,లక్ష్మయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థికి టీజేఎస్ మద్దతు

**–చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు టీజేఎస్ కృషి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌కు తెలంగాణ జనసమితి పార్టీ సభ్యులు మద్దతు తెలిపారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు తమవంతుగా కృషి చేస్తామని, గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి ఆయన గెలుపుకు పాటుపడుతామన్నారు. నిరుద్యోగులను విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడమే తమ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు పల్లె వినయ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర నాయకులు కె.వి రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ కొత్త రవి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ నాగిని రామకృష్ణ, చేవెళ్ల యువజన సమితి అధ్యక్షులు కౌకుంట్ల శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మహేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇల్లు కాలిపోయిన బాధితునికి ఆర్థికసాయం

**–రూ.25వేలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన షాబాద్ అనంతయ్య ఇల్లు రెండు రోజుల క్రితం కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లుతో పాటు నిత్యావసర సరుకులు, వస్తువులు కాలిపోయాయి. దీంతో అనంతయ్య కుటుంబం రోడ్డు పడడంతో గ్రామ మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఆయనకు ఆర్థిక సాయం కింద రూ. 25వేలు అనంతయ్య కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు ఎర్ర గోపాల్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జూపూడి అహంకార పూరిత వాక్యలు వెనక్కి తీసుకోవాలి

**– బ్రాహ్మణ వెల్ఫేర్ అధ్యక్షులు జంగా సుబ్రమణేశ్వర శర్మ**



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : ఆంద్రప్రదేశ్ ప్రభూత్వ న్యాయ సలహాదారు కావలి నియోజక వర్గం బహిరంగ సభలో బ్రాహ్మణులపై అనుచితంగా మాట్లాడుతు చేసిన వాక్యలపై యావత్తు దేశ బ్రాహ్మణులు తీవ్రంగా ఖండిస్తు నిరసనలు నిర్వహించారు. అఖిల బారత బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్రాహ్మణ వెల్ఫేర్ అధ్యక్షులు జంగా సుబ్రమణ్యేశ్వర శర్మ ఆద్వర్యంలో తీవ్రంగా ఖండించారు. విధ్యావంతులైన జూపిడి ప్రభాకర్ ఇలా మాట్లాడడం బ్రాహ్మణులనే కాకుండ కులమత బేదాన్ని పెంచి పోసిస్తున్నట్లుదన్నారు. ఈ అహంకార పూరిత వాఖ్యలు ఖండిస్తున్నామన్నారు. బహిరంగగంగా బ్రాహ్మణులను కించపర్చడం తగదన్నారు. ఒక బీడియో ద్వార క్షమాపనలు చెపితే సరిపోదన్నారు. ఆంద్రప్రదేశ్ గవర్నర్ని కలిసి బ్రాహ్మణ సమాజం వినతి పత్రం సమర్పిస్తామన్నారు.

# జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రచారం

- అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం
- బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోకండి
- చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్



మాట్లాడుతున్న ప్రసాద్ కుమార్.



చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ప్రసాద్.

ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 14):వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ధారూర్ మండల పరిదిలోని దోర్నాల్,అంపల్లి, గురుదోట్ల, శేరిగడ్డతాండ, పిసిఎం తండా,కుమ్మరిపల్లి, రాజాపూర్ గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్‌ను 500కే అందిస్తామని తెలిపారు.కెసిఆర్ గత ఎన్నికలు కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యాడు కానీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మాత్రం ఈ గ్రామంలో కూడా ఇవ్వలేదని అన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మాట తప్పడని ఇప్పుడైనా బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి,రైతు భరోసా, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత,యువ వికాసం పథకాలపై మొదటి సంతకం చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్క గ్రామానికి 300 ఇండ్లు ఇస్తే,ఇప్పటివరకు కేసీఆర్ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఇందిరమ్మ పాలనను తీసుకు రావాలని ప్రజల ను కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్,వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి మాన్సింగ్, ఎంపీటీసీ బసప్ప,రవి,శీను, ధారూర్ మాజీ ఉప సర్పంచ్ యూనుస్,బాబా ఖాన్,మన్ సింగ్,రాంపూర్ సర్పంచ్ పాండు నాయక్,బోడ అనిల్ కుమార్,బీసీ సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్,కిరణ్ కుమార్ రెడ్డి, లింగంపల్లి అశోక్ ముదిరాజ్ వివిధ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో ప్రసాద్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.



ప్రచారంలో పాల్గొన్న మహిళలు

## తాండూరు ప్రజల కష్టఖాలు తెలిసిన పైలెట్
# మరోసారి ఆశీర్వదించండి

- అభివృద్ధిని చూసి ఆదరించండి
- ఎమ్మెల్యే పైలెట్ సతీమణి ఆర్తి రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణీ ఆర్తిరెడ్డి.

తాండూరు,మేజర్‌న్యూస్(నవంబర్14)ః తాండూరు ప్రజల కష్టఖాలు తెలిసిన వాడు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి ఆమె తాండూరు పట్టణం 26వ వార్డులో కౌన్సిలర్ మంకాల రాఘవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులో ఇంటి ఇంటికి తిరిగి మహిళలకు బీఆర్ఎస్ మానిఫెస్టో వివరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.... కేవలం 2 సవంత్సరాల్లో 1670 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభా రాణి, మాజీ కౌన్సిలర్ అనురాధ, పరిమళ నాయకులు కుంచం మురళి, అనిత, కోటం ప్రసాద్, చెనబసప్ప, మోటాటి వెంకట్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



## కరెంటు కష్టాలు, నీటి కష్టాలు పెట్టిన
# కసాయి కాంగ్రెస్‌ను ఖతం చేద్దాం...

- ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్న గులాబీ పార్టీనే మరోసారి గెలిపిద్దాం
- వికారాబాద్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్
- సిద్దులూర్,మదనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆనంద్
- ఆనంద్‌కు గ్రామాల్లో బతుకమ్మలు, డప్పుల ధరువులు, ఆటపాటలతో స్వాగతం పలికిన ప్రజలు



సిద్దులూరు ప్రచారంలో మాట్లాడుతున్న ఆనంద్.



మదనపల్లిలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని మహిళలను కోరుతున్న ఆనంద్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్14)ః కరెంటు కష్టాలు,నీటి కష్టాలు పెట్టిన కసాయి కాంగ్రెస్‌ను ఖతం చేద్దామని వికారాబాద్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు.మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని సిద్దులూర్,మదనపల్లి గ్రామంలో పర్యటించారు.ఆయనకు ఆయా గ్రామాల్లో ప్రజలు బతుకమ్మలు,డప్పు ధరువులు,ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మన ప్రాంత ప్రజలపై కుట్రపూరితమైన కేసులు పెట్టి జైళ్లకు పంపిన వ్యక్తిని రెండు సార్లు ఎలా ఇంటికి పంపించారో ఈసారి కూడా అదే విధంగా బుద్ధి చెప్పుదామన్నారు. కాంగ్రెస్ పాలనలో కాలి బిందెలతో కాలి నడకతో భుజాలు కాయలు కాసే విధంగా నీటి కష్టాలు ఉండే, నేడు మిషన్ భగీరథతో నీటి కష్టం అనేది లేకుండా చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండని ఆయన కోరారు.తనను మళ్లీ గెలిపిస్తే వికారాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కమాల్‌రెడ్డి,అశోక్, పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన
# ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే...

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఇంటింటి ప్రచారంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 14) : తొమ్మిదిన్నర ఏళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ 5వ వార్డు, 11వ వార్డు పరిధిలోని పలు కాలనీలలో మంగళవారం పార్టీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, నియోజకవర్గాన్ని మంత్రి చామకూర మల్లారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, తిరిగి మరింత అభివృద్ధి సాధనకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఆధరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, ఉసికే రాఘవేందర్ రెడ్డి, అర్జున్ యాదవ్, తిలక్ నాయక్, సంతోష్ నాయక్, నల్లవెల్లి మురళి, గుగులోత్ గోవింద్ నాయక్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, సుధాకర్ నాయక్, యంజాల భాస్కర్ గౌడ్, హనుమంత్ గౌడ్, రాంరెడ్డి, బాలగోని శ్రీనివాస్ గౌడ్, దర్గబోయిన శ్రీనివాస్, రాధారం యాదగిరి, రాధారం శ్రీశైలం, శ్రీదర్ గౌడ్, ఉపేందర్ నాయక్, గాంధారి నవీన్, రాజా నాయక్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయం

- మరోసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 14 : తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బిఆర్ ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చి మూడవ సారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కల్వకుర్తి టిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంగళపల్లి, ఆమనగల్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారాన్ని ఉధ్మాఎతం చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృాఎద్ధి ఏమీ లేదని అన్నారు. తనకు మరోసారి అవకాశం ఇస్తే కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పరుస్తానన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ భరోసా ద్వారా ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయలు అందిస్తామన్నారు. 400కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. 2000 ఉన్న ఆసరా పెన్షన్ 5 వేలకు 4000 ఉన్న వికలాంగుల పెన్షన్లు 6000కు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతినెల సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా రూపాలు 3000 అందిస్తామని రైతు బీమా లాగా రాష్ట్రంలోని 93 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. కెసిఆర్ అమలు చేసే భరోసా పథకం తోనే వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరెందుకు క్యూ కడుతున్నారన్నారు. తనకు మరోసారి అవకాశం ఇస్తే కల్వకుర్తి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం ఉదృాఎతం చేశారు.

# 15వ డివిజన్ ప్రజలు సబితకు స్వచ్ఛందంగా మద్దతు

## ★ మంత్రి సబితమ్మను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); బాలాపూర్ లోని 15 వార్డులో గడప గడప ప్రచారంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో 15వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తిమ్మని గిరీష్ ఆధ్వర్యంలో పలు కాలనీవాసులు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తామని బాలాపూర్ బి ఆర్ ఎస్ లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల నాయకులతో పేర్కొన్నారు. కంటెస్టెంట్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్ నాయకులు యువకులు ప్రచారంలో పూర్తి మద్దతు మేమంతా సబితమ్మ వెంటే ఉంటామని, మంచి చేసింది మళ్లీ గెలిపించు కుంటామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పలు నాయకులు మాట్లాడుతూ... అభివృద్ధి చేసిన వారికే ఓట్లు వేసి గెలిపిస్తామని ప్రజలు పేర్కొన్నారు అన్నారు. వృద్ధాప్య పింఛన్లు ఆసరా పింఛన్లు అందుకుంటున్న మహిళలు మళ్లీ మేము కారు గుర్తు కే ఓట్లు వేసి సబితమను గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛంగా స్వచ్ఛందంగా



ముందుకు వచ్చి చెబుతునాన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బాలాపూర్ సీని యర్ నాయకులు బడంగ్పేట్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి, వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపూర్ శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీష్ ,కొప్పుల రాజు, ఉద్యమకారులు ఉద్యమకారుడు బుర్ర ఆనంద్ , మురళి జూకంటి సురేష్ కుమార్ బాబు, రితిన్ రెడ్డి, విజయ్, సురేష్, యూత్ లీడర్లు సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# బృందవన్ డిస్టిలరీని సందర్శించిన ఎలక్షన్ ఎక్స్‌ఫండెచర్ అబ్జర్వర్ మునిష్, రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య



లిక్కర్ ఫ్యాక్టరీని సందర్శించిన అధికారులు.

పూడూరు,మేజర్‌న్యూస్(నవంబర్14)ః
వికారాబాద్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మునిష్ ,రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య,వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్రులు మంగళవారం పూడూరు మండలంలోని కంకల్, చింత లపల్లి గ్రామాల సమీపం లోని బృందావన్ డిస్టీలరీను సందర్శించారు.ఈ సందర్భంగా వారు డిస్టిలరీలో అక్కడ ఉన్న మధ్య నిలువలు మరియు మద్యం ట్రాన్స్ఫోర్టేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు కర్ణాటక బార్డర్ చెక్‌పోస్టును సందర్శించారు. చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి అక్రమంగా తరలించే మద్యం రవాణాను అరికట్టే సూచనలను సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది రూట్ వాచ్లను సక్రమంగా నిర్వహించాలని అక్రమ మద్యం మరియు నాటు సారా రవాణాను అరికట్టాలని సూచించారు.ప్రతి గ్రామంపైన నిఘు ఉంచి ఏక్కడైనా మద్యం నిల్వలు ఉంటే తనీఖీలు చేసి స్వాదీనం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎక్సైజ్ సీఐ రాఘవీణా, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం కార్తీక మాసం మొదటి రోజు శివాలయంలో ఉపసర్పంచ్ పెంటమ్మ వార్డు సభ్యులు సదానంద్ గౌడ్, జ్యోతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గణేష్ యాదవ్‌లు పూజాలు నిర్వహించారు.

మేడ్చల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః

# ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బంటారం వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి.

బంటారం,మేజర్‌న్యూస్(నవంబర్14)ఃకాంగ్రెస్ పార్టీకి చెందిన బంటారం వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి మంగళవారం వికారాబాద్ ఎమ్మె ల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరా రు.ఆయనకు ఆనంద్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వజ్రేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః శామీర్‌పేటలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, పార్టీ మండల నాయకులు మహేందర్ యాదవ్, ముజీబ్ ఆధ్వర్యంలో, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంత్రి మల్లా రెడ్డి నిర్ణయాల వల్ల విసుగు చెంది, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,ఆ పార్టీ జిల్లా నాయకులు విలా సాగర్ అశోక్, ఎల్లం, బాల్ రాం, శ్రీనివాస్,లతో కలసి దాదాపు 50 మంది కాం గ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని వజ్రేశ్ యాదవ్ అభినందిస్తు, పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిస్తు పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు.

# తల్లిని చంపిన తనయుడికి జీవిత ఖైదు

## జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (నవంబర్14)ః వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లిన చంపిన తనయునికి వికారాబాద్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ – సెషన్ జడ్జి మంగళవారం జీవిత ఖైదు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు.వివరాలల్లోకి వెళ్తే పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖుదవాన్ పూర్ గ్రామం నుండి 25.09.2021 రోజున ఎర్రోళ్ల రాములమ్మ తన అక్క ఎర్రోళ్ల బీమమ్మ ను బీమమ్మ కుమారుడు ఎర్రోళ్ల బాల్వంత్ త్రాగుటకు డబ్బులు ఇవ్వలేదని మెడకు కరెంట్ వైర్ చుట్టి చంపినాడు అని పిర్యాదురాగ అప్పటి పరిగి ఎస్ఐ క్రాంతి కుమార్ క్రైమ్ నెంబర్ 291/2021, సెక్షన్ 302 ఐపిసి క్రింద కేసు నమోదు చేశారని తెలిపారు. అనంతరం మొదటి ఇన్వెస్టిగేషన్ (ఇంతక ముందు పరిగి సీఐ) అధికారి లక్ష్మి రెడ్డి, రెండవ ఇన్వెస్టిగేషన్ ( ప్రస్తుత పరిగి సీఐ ) అధికారి వెంకటరమయ్యలు ఇట్టి కేసును దర్యాప్తు పూర్తి చేసి, దర్యాప్తు పత్రాలను కోర్ట్ నందు సమర్పించగా, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ – సెషన్ జడ్జి కే. సుదర్శన్ వాదోపావదనలు విన్న తర్వాత మంగళవారం నిందితునికి జీవిత ఖైదు మరియు 2000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇట్టి కేసులో నిందితునికి జీవిత ఖైదు పడే విధంగా పని చేసిన ఎపిపి నారాయణ్ గౌడ్, సీఐలు లక్ష్మి రెడ్డి, వెంకట రామయ్యలను, లైజానింగ్ అధికారి వీరనా, కోర్ట్ అధికారి జగన్ మోహన్ రెడ్డిలను అభినందిస్తున్నట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు తప్పవు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా మద్యాన్ని నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్యా నాద్ చౌహాన్ హెచ్చరించారు. ప్రతిరోజు హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదా రిపై వాహనాలు తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందని మద్యం నిల్వ ఉండే గోదాములు ఫంక్షన్ హాలు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి తనిఖీలు నిర్వహిస్తు న్నామన్నారు. మైసిగండి ప్రాంతంలో మైసమ్మ ఆలయ వెనుక భాగం లో తనిఖీ లు ముమ్మరం చేశామన్నారు. ఎవరైనా ఈవెంట్లు నిర్వహిస్తే తప్పకుండా ఎక్సైజ్ శాఖ వారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. గుర్తుతెలియని. ఓ వ్యక్తి తాము దాడులు చేస్తున్న సమయంలో బ్యాగులు పడేసి పారిపోయాడని బ్యాగులో 30 ఓసి బాటిల్స్ రాయల్ స్టాగ్ మద్యం లభించిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.ఎవరైనా బెల్టు షాపులలో అక్రమంగా మధ్యాన్ని నిలువ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రజలకు భరోసా కల్పించడం కోసం 'ఫ్లాగ్ మార్చ్'

## ★ పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి



బొంరాస్‌పేట్‌లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 14): ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకో వాలని పరిగి డీఎస్పీ కరుణా సాగర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బొంరాస్‌పే ట్ మండల కేంద్రంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ సర్కిల్ సీఐ సీఐ రాములు తో కలిసి డీఎస్పీ కరుణా సాగర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాల న్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాల పోలీసులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు సంస్కారం లేదు

## విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు టి. రాంమ్మోహన్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః తాను పీహెచ్ డీ స్కాలర్ స్టూడెంట్ నని, పీహెచ్ డీ చదివి డాక్టరేట్ పట్టా పొందానని అలాంటి నన్ను కేటీఆర్ పరుష పదజాలంతో నా గురించి విమర్శించడం సిగ్గుచేటని, అలా మాట్లాడటం వల్ల కేటీఆర్ కు సంస్కారం లేదని డిసిసి అధ్యక్షుడు, పరిగి నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళ వారం పరిగిలో ఆయన నివాసంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిన్న కుల్కచర్ల కేంద్రంలో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా సంస్కారహీనంగా మాట్లాడారని ఆరోపించారు. పీహెచ్ డీ చేసిన తనను కేటీఆర్ హౌల గాడు, దివాన గాడు అనే అనుచిత పదాలు వాడుతూ సంస్కార హీనంగా ప్రవ ర్తించాడని అవేదన వ్యక్తం చేశారు. పరిగి నియోజక వర్గ నిరుపేద ప్రజలకు విద్యార్థులకు గత 16, 17 సంవత్సరాల నుండి ఎంతో సేవ చేస్తూ పరిగి నియో జక వర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజక వర్గంగా తీర్చి తీర్చిదిద్దాలని ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నటువంటి తనను ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి, ఆసహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. గతంలో సిరిసిల్ల లో నాకు సంబందించిన బీఈడీ కళాశాలలో కేటీఆర్ కు సంబ ందించిన వారికి రామ్మోహన్ అన్న ఒక సీటు కావాల ని కాల్ చేసి అడిగినప్పుడు గుర్తు ఉన్న పేరు ఇప్పుడు పరిగి నియోజకవర్గానికి వచ్చినప్పుడు గుర్తుకు రావడం లేదా కేటీఆర్ కాని మండిపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమం త్రి రాజశేఖర్ రెడ్డి ద్వారా మంజూరు చేసినటువంటి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చందిప్పా వద్ద పనులు జరగడం వాస్తవం కాదా ప్రాణహిత చేవెళ్లను రద్దుచేసి కొండపోచమ్మ పేరిట మీ ప్రాంతంలో ప్రాజెక్టు కట్టడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లాకు గాని రంగారెడ్డి జిల్లాకు చెందినవారు గానీ ఎవరు ప్రాజెక్టులు కట్టవద్దని కేసులు వేయలేదు వేరే జిల్లాలలో పనులు నడుస్తూ వారి వికారాబాద్ జిల్లాకు గాని రంగారెడ్డి జిల్లాకు గాని సాగునీరు ఇవ్వడానికి ఎలాంటి పురోగతి చేయడం లేదు ఎందుకని ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో ఏ్తన ప్రాంతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అని ఇలాంటి ప్రాజెక్టు రెండు సంవత్సరాల పూర్తి చేసి రాష్ట్రానికి ఎక్కువ భాగం నీటిని అందిస్తామని తెలిపారని కానీ ఇప్పటికీ ప్రాజెక్టు ఇంకా ఎందుకు పూర్తి చేయలేదు సమాధానం చెప్పాలని మండిపడ్డారు. హరీశ్వర్ రెడ్డి టిడిపి నుండి టిఆర్ఎస్ లో చేరినప్పుడు వచ్చిన కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే రెండు సంవత్సరాలలో పరిగికి సాగునీరు తెస్తానని చెప్పారని, అనంతరం 2014లో ఎన్నికలలో రెండేళ్లలో సాగునీరు చేస్తానని అదేవిధంగా 2018లో ఈసారి గెలిపిస్తే రెండు సంవత్సరాలలో సాగునీరు పరిగి తెచ్చి కాలు కడుగుతారని చెప్పిన కేసీఆర్ 2019 లోక్సభ ఎన్నికలలో కేటీఆర్ ప్రచార సందర్భంగా పరిగికి వచ్చి రాబోయే రెండు సంవత్సరాలలో పరిగి సాగు నీరు తేస్తామని చెప్పి ఇప్పుడు మళ్లీ అదే ఎన్నికల సమయంలో వచ్చి వచ్చే ఏడాదిలో పరిగి సాగునీరు తెస్తానన్నడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. తాను ఎమ్మెల్యే గాక ముందే రూ.5000 కోట్ల అభివృద్ధి చేయడానికి కేంద్ర ,రాష్ట్ర మంత్రులను, ముఖ్యమంత్రిలను పరిగి తీసుకువచ్చి జీవోలను మంజూరు చేయించిన ఘనత ఉందని కేటీఆర్ కు ఈ ఘనత ఉంటే సవాల్ చేస్తున్న నీ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధికి తీసుకువచ్చిన జీఓ లను చూపించని సవాల్ విసిరారు. ఉదండపూర్ ప్రాజెక్టులో ఒక మోటారు చాలు చేసి పరిగి నియోజకవర్గానికి ఒక సంవత్సరంలో సాగునీరు తెస్తానని అనడం మీ తెలివికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. ముదిరాజ్ లకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వని బీ ఆరెస్ రిజర్వేషన్ బీసీ–డి నుండి బిసీ ఏ లోకి చేర్చడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే అసెంబ్లీలో మిమ్మల్ని నేను నిలదీశానని ఇప్పుడు ఎన్నికల్లో వచ్చి వారికి ఎన్నికల తర్వాత రిజర్వేషన్ ఇస్తాము ఆనడం ఓటు రాజకీయాలని తెలిపారు. అసభ్య పదజాలం వాడటం మాకు కూడా వచ్చునీ కానీ ప్రజా జీవితంలో నీతివంతమైన రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లో సంస్కారహీనంగా ప్రవర్తిస్తే మీ లాంటి వాళ్లకు ప్రజలు తగిన శాస్తి మీకు చెప్తారని గుర్తించుకోవాల ని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో అసహనంతోనే ఈ మాటలు మాట్లాడుతున్నావని పరిగికి వచ్చి స్థానిక అభివృద్ధి పైన మాట్లాడనీ నువ్వు పరిగి అభివృద్ధికి అడ్డు పడుతున్న ద్రోహి కుటుంబం అని టీఆర్అర్ గారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఎర్రగడ్డ పడితే మండల అధ్యక్షులు పరశురాంరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ దోమ మండలం అద్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, దోమ మండల కృష్ణా రెడ్డి, యాదవ్ రెడ్డి, ఎంపీటీసి జంగా రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదయ్య, పాలద్రి శ్రీను, పరిగి వైస్ఎంపీపీ సత్యము, కౌన్సిలర్ రియాజ్, శ్శాంతు కుమార్, యాదయ్య, సర్వర్, అయుబ్, బాస్పల్లి శ్రీను, పర్వత్ రెడ్డి, శివకుమార్, మహేష్, మొహమ్మద్, మహమూద్, జగన్, మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే పరిగి రూపురేఖలు మారుస్తా...

- కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దు
- వాడ వాడలో గులాబీ జెండా
  పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః అభివృద్ధి ప్రగతి కొనసాగాలంటే మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని పరిగి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి చేన్గోముల్ కుత్బుల్లాపూర్ మిట్ట కంకల్ కడుమూర్ మేడిపల్లి కలాన్ మేడికొండ పూడుగుర్తి కంకల్ చింతలపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ బిజెపి నాయకుల ప్రలోభాలకు లోనై ఓటు వేయకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని తెలిపారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. ఆశయంతో ఉన్నవారికి ఓటు వేస్తే అభివృద్ధి చేస్తారని ఆశతో ఉన్నవారికి ఓటు వేస్తే దోచుకొని దాచుకుంటారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందవని తెలంగాణ రాష్ట్రం మళ్లీ అంధకారంలోకి వెళ్తుందని తెలిపారు. దళారుల రాజ్యం వస్తే పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనుక పడతాయని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో నూతన గ్రామపంచాయతీలను తీర్చిదిద్దారని ప్రతి గ్రామానికి సిసి రోడ్డు బ్రిడ్జిలు మౌలిక వనరులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుంది అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణకు స్వాతంత్రం తెచ్చిన యోధుడని కొనియాడారు. ఎవరో వచ్చి ఒక్క ఛాన్స్ ఇవ్వాలంటూ మోసంతో ప్రజల్లోకి వస్తున్నారని వారికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో రాళ్లు గుట్టలే ఉండేవని ఇప్పుడు తెలంగాణ మొత్తం పచ్చగా ఉందన్నారు సీఎం కేసీఆర్ రైతులకు వెన్నెముకగా నిలిచారని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ అజారుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైస్ ఖాన్, సర్పంచులు అనంత రెడ్డి, బుచ్చన్న, మల్లికా ధనుంజయ్, రాజ వర్ధన్ రెడ్డి, గోపాల్, వీరన్న, రవి, ఎంపీటీసీలు ఆదిల్, నాగమ ణి, విట్టలయ్య, మాజీ సర్పంచ్ నవీన్, పరిగి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మధుసూదన్, సీనియర్ నాయకులు అజీమ్ ప్రభాకర్ గుప్తా, వెంకటయ్య, రామచంద్ర రెడ్డి, లక్కం సత్యనారాయణ, జగన్, మాజీ వైస్ ఎంపీపీ మాణిక్యం గౌడ్, అమీర్ అలీ, భాస్కర్ రెడ్డి, కూర్మ వెంకటేష్, నరసింహా రెడ్డి, యు వజన నాయకులు యాదవ రెడ్డి, వినయ్, ప్రవీణ్ కుమార్, జాజుల నరసింహా, పాండు ముదిరాజ్, సుజిత్ రెడ్డి, రఘు, నర్సింహారెడ్డి, హరీశ్వర్ రెడ్డి, బొల్లి చిన్నప్ప, ఫిరంగి, శ్రీనివాస్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకు లు మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీకి విజయాన్ని కట్టబెడతాయి

### ★ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరించారు.కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా,ఆసరాపెన్షన్లు,కేసీఆర్‌కిట్, గృహలక్ష్మి,మైనారిటీ బందు, బిసి బందు వంటి సంక్షేమ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, సహకారంతో మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి చేస్తూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో మేడ్చల్ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో, పట్టణాల్లో సి సి రోడ్లు, కుల సంఘాల భవనాలు, గుడులు, మండపాలు కట్టించారని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని సూచించారు. మరోసారి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ సూచించారు.

## ప్రజలకు భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ మెనిఫెస్టో

### ★ డా. మెతుకు సభితా ఆనంద్



దారూర్,మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః ధారూర్ మండలం పరిధిలోని కుక్కింద గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన, వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మళ్లీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో, వికారాబాద్‌లో అధికారంలోకొస్తే అనేక అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ప్రజలకు కేసీఆర్ అండగా ఉంటారని, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లను పెంచుతారని అన్నారు.తన భర్త ఆనంద్ గెలిస్తే ప్రజల మధ్య ఉండి సేవ చేస్తారని,ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ ప్రసాద్ కుమార్ గెలిస్తే హైదరాబాద్‌లో మకాం వేస్తారని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాల ని, అది కూడా కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.మళ్ళీ ఎన్నికలో గెలిస్తే సిద్ధులూరు గ్రామాన్నీ అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె అన్నారు. సాయంత్రం కొత్తగడిలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం





వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలో 11వ వార్డు గెరిగేట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ గెరిగేట్ పల్లి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి.. కాంగ్రెస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తాహర్ షరీఫ్, కౌన్సిలర్లు చందర్ నాయక్, మురళి, దేవి రెడ్యా నాయక్, నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి

**–బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్ –కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి గోనె సరితాప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని న్యాలట, సింగప్పగూడ, ఖానాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ పామెన భీం భరత్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించి 6గ్యారంటి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీని ఆశీర్వాదించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బంగారు తెలంగాణ పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6గ్యారంటి పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇళ్లు లేని వారికి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలం, రైతుభరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతియేటా రూ.15వేల పెట్టుసాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, వరి పంటకు రూ.500 బోనస్‌గా ఇస్తామని, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత కరెంట్, చేయూత ద్వారా నెలకు రూ.4వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షల వరకు పెంచనున్నట్లు తెలిపారు. గ్యారంటి కార్డులను గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, డి.గోపాల్‌రెడ్డి,ఎంపీటీసీ గుండాల రాములు, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, పాటి దామోదర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, కృష్ణాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, నాయకులు గజ్జెల యాదయ్య, హరీశ్వర్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సీపీఐ నాయకులు రామస్వామి, ప్రభులింగం తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి సోదరుడి మృతి

**★మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించిన సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ, ఎమ్మెల్సీ కసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ సోదరుడు యాట బాల్‌రాజ్ ముదిరాజ్ గుండెపోటుకు గురై సోమవారం రాత్రి మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి,టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై బాల్‌రాజ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ, కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించిన వారిలో కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచ్యనాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు కందికంటి మల్లేష్‌గౌడ్, రామకృష్ణ, జంగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిజెపి ప్రచారం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 14): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోకి అత్తాపూర్ డివిజన్‌లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి బిజెపి పార్టీ నాయకుతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోది చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తూ ఈ సారి ఎన్నికల్లో బిజెపి పార్టీ పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కర్యాక్రమంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పర్వార్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 14): షాద్‌నగర్ పట్టణంలో ఆల్ ఇండియా



పర్వర్డ్ బ్లాక్ పార్టీలో 300మందికిపైగా ప్రజలు చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గాలిగూడెం, చలివేంద్రంపల్లి, వనంపల్లి, అన్నారం, వెలిజర్ల, రామేశ్వరం, కిషన్‌నగర్, బలిజరాళ్లతండా గ్రామాల నుంచి ప్రజలు విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి వచ్చి పార్టీలో చేరారు. వారికి ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ పదేళ్లపాలనలో ప్రజలకు చేసిందేమీలేదని, కేసీఆర్ పాలనపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. షాద్‌నగర్ గడ్డపై సింహం గర్జించడం కాయమని, ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, సత్యం, వెంకటయ్య, అంజయ్య, జె.శ్రీను, బాలయ్య, సత్తయ్య, యాదయ్య, వేణు, ఎల్లయ్య, ఆంజనేయులు, నవీన్‌చారి, శ్రీకాంత్, ఆంజనేయులు, కుమార్, చందు, రమేష్, పురుషోత్తం, హన్మంతు, పాండు, మల్లయ్య, మధు, జంగయ్య, మాల రాములు, వనం జంగయ్య, బూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ పట్ల మైనార్టీ నేతల హర్షం

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌తో మైనార్టీలకు పూర్తి భరోసా వచ్చిందని నందిగామ ముస్లీం, మైనార్టీ నేత అబ్దుల్ గన్నీతో పాటు మండల పరిధిలోని వీర్లపల్లి మైనార్టీ నాయకులు అన్వర్ పాషలు హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీల ఆర్థిక ఉద్ధరణ, సాధికారతకు ఆరు నెలల్లో కులగణన చేపట్టి ఉద్యోగాలు, విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ముస్లీం, మైనార్టీలతో సహా వెనుకబడిన తరగతులకు న్యాయమైన రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ మేరకు మంగళవారం అబ్దుల్ గన్నీ, అన్వర్ పాషలు మండల కేంద్రంలో మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమ, బడ్జెట్‌ను 4కోట్ల రూపాయలకు పెంచడంతో పాటు ప్రత్యేక మైనార్టీ సబ్‌ప్లాన్ విద్య, ఉపాధి, వైద్యం ఈక్విటికి, నిబద్ధత, అబ్దుల్ కలామ్ తోఫా తలీమ్ పథకం ద్వారా పీ.జి చేసిన మైనార్టీ యువతకు లక్ష రూపాయల సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి మైనార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్‌కు ముస్లీం, మైనార్టీలనందరిని చేరువ చేసేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు అబ్దుల్ గన్నీ, అన్వర్ పాషలు తెలిపారు.

## అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ని గెలిపించాలి సుష్మమహేందర్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలో 18వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌కి మద్దత్తుగా మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి ఇంటింటి ప్చారం నిర్వహించారు. బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తు బీఆర్ఎస్‌కి ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు... అభివృద్ధి కావాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాశ్ గౌడ్‌కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌తో శంషాబాద్ అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ్ గుప్త, ఎఎంసీ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ముచ్చటగా మూడోసారి అంజయ్యయాదవ్ గెలుపు తథ్యం

**– బిఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్**



కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్14): బడుగు, బలహీనవర్గాల నేతగా, అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధికి తపించే ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందిన స్థానిక శాసనసభ్యులు, షాద్‌నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వై. అంజయ్యయాదవ్ ముచ్చటగా మూడో సారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బిఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షులు దేశాల జైపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే అంజయ్యయాదవ్ గెలుపుకు సోపానాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు జైపాల్ పేర్కొన్నారు.షాద్‌నగర్ అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్న అంజయ్యయాదవ్‌ను సబ్బండవర్గాల ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని దేశాల జైపాల్ ధీమా వ్యక్తం చేశారు.

# కార్తీక మాస రుద్రాభిషేకం



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 14): మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడలో శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వనాథ సమేత నల్లపోచమ్మ మందిరంలో 14-11-2023 మంగళవారం నుండి 12-12-2023 మంగళవారం వరకు కార్తీకమాసం సందర్భంగా ఆలయ ఆవరలో గల కాశీ విశ్వనాథ శివలింగానికి ప్రతి రోజు ఉదయం 9గంటలకు రుద్రాభిషేకం జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ శాంత్‌కుమార్ శర్మ తె లిపారు. మంగళవారం జరిగిన రుద్రాభిషేకంలో అనేక మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# ప్రచారాలను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయండి

## ★ బిఆర్ఎస్ నాయకులు పెద్ది అంజయ్య



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పెద్ద అంజి

వికారాబాద్‌రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల ప్రచారాన్ని ఏ పార్టీ వాళ్లు అడ్డుకున్న పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని బిఆర్ఎస్ నాయకులు పెద్ది అంజయ్య డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సిద్దులూరు గ్రామంలో ప్రచారం నిర్వహించగా కొందరు ఆ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దానిని వ్యతిరేకిస్తూ మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దాన్ని ఓర్వలేక కాంగ్రెస్ వారు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామాలలో నిత్యం తిరుగుతున్నామని ప్రజలు మొత్తం బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. 30 వేల మెజార్టీతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగులు పెన్షన్దారులందరూ, సంక్షేమ పథకాలు అందిన వారందరూ బిఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల్లో ఎవరి ప్రచారాన్ని వాళ్ళని నిర్వహించుకునేలా స్వేచ్ఛ ఉందన్నారు దాన్ని అరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ మళ్ళీ గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజల సేవ చేస్తారని, వికారాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని,అభ్యర్థిని ప్రజలు నమ్మే అవకాశం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, మనోహర్ రెడ్డి, రత్నం తదితరులు ఉన్నారు.

# మల్లారెడ్డి లక్షకుపైగా మెజార్టీతో గెలుపు ఖాయం

## – కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు



ఇంటింటికి ప్రచారం చేస్తున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 14) : లక్షకు పైగా మెజార్టీతో మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో మంగళవారం కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్ గౌడ్‌తో కలసి మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటకి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదేళ్ళుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరయని, దీనితో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందరి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణి





మేడ్చల్,మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః నిరుపేదలకు ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కొంపల్లి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.సుమన్ అన్నారు. గండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో రోటరీ క్లబ్,సేవ భారతి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెట్ బషీరాబాద్ ఎస్ఐ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ వేముల రాములు హాజరై రోటరీ క్లబ్ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సుమన్ మాట్లాడుతూ... తాము సంపాదించిన దానితో తృప్తి చెందకుండా ప్రతిఒక్కరు తమ వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. కుటుంబం పెద్దను కొల్పుయిన చిన్నారులను మా వంతుగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ రాహుల్, సభ్యులు పరగ్ షా, ఆర్కె గుప్త, సురోష్, జనాథ్, జ్యోతి, శ్వేతా, రమేష్,సేవ భారతి ప్రముఖ్ బట్టికడి హనుమంత రావు, ముక్కిడిగాళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ముందంజలో ఉన్న పరిగి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి భేరీ రామచందర్ యాదవ్



ప్రచారం నిర్వహిస్తున్న భేరి రామచందర్ యాదవ్.

పరిగి,మేజర్‌న్యూస్(నవంబర్14)ఃపరిగి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి భేరి రామచందర్ యాదవ్ ప్రచారంలో ముందజలో ఉన్నారు.ప్రచారంలో ఆయన పరిగి నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు.తన గెలుపే లక్ష్యంగా అభివృద్ధే సాక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పరిగి ప్రజల అభివృద్ధి కోసం ప్రాణాలనైనా పణంగా పెడతానని అన్నారు. నా ఊపిరి ఉన్నంతవరకు నా ఆయుష్ తీరేంతవరకు పరిగి అభివృద్ధి కోసమే కృషి చేస్తానని అన్నారు.నా ఈ ప్రచారంలో నా ప్రధాన ఆయుధం ప్రజాబలమని, దాని ముందు ఎన్ని పార్టీలు వచ్చిన నా గెలుపు తథ్యమని ఆయన వెల్లడించారు.

# కాంగ్రెస్‌లో చేరిన సంస్కృతి టౌన్‌షిప్ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్, 14): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌కు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలైందన్నారు. అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధిక ధరలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. అందుకే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌షిప్ మాజీ అధ్యక్షులు గిరి వెంకట్ మాధవ్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు మెట్టు నర్సింహారెడ్డి, బద్దం సత్తిరెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఎం.సత్యనారాయణ రెడ్డి, హరిశ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, వి.నవీన్ కుమార్‌రెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎం.సృజన్‌కుమార్, బద్దం సత్తిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో భారీగా యువకుల చేరిక



బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు.

కోట్‌పల్లి,మేజర్‌న్యూస్(నవంబర్14)ః వికారాబాద్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో మంగళవారం వికారాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కోట్ పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీఎస్పీ పార్టీల నాయకులు సర్వర్, ఇమ్రాన్, సమియోద్దిన్, ఇసాక్, మునీర్, షఫీ,నాసన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగేందర్, రవి, బిచ్చయ్య, లక్ష్మారెడ్డి, నరేష్ (శిట్టు) రమేష్, నరేందర్, విట్టల్,కరీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎస్‌కె. మోహిజ్‌లు వారి అనుచరులు మొత్తం 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే ఆనంద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(నవంబర్14)ఃమర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఒగ్గు నాగష్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి నగేష్ అంత్యక్రియలకు 5000 రూపాయలు పంపగా మంగళవారం పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, పంచలింగాల్ సర్పంచ్ సురేందర్ రెడ్డి పట్లూర్ గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, సంగన్న, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీలిమ ఆస్పత్రి సహకారంతో ఏయూ టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు మధుమేహ, థైరాయిడ్ పరీక్షలు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 14): దైనందిన జీవితాలలో వస్తున్న మార్పు ల వల్ల ఆహారపు అలవాట్లలో మార్పు వలన ప్రజలు మధుమేహం బారిన పడుతు న్నారని, ముందుగా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకొని క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మధుమేహంను అదుపులో ఉంచుకోవచ్చని అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసి డీన్ .డా.వసుధబక్షి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్–1 ఆధ్వర్యంలో నీలిమ హాస్పిటల్ సహకారంతో టీచింగ్, నాన్‌టీచింగ్‌కు ఉచితంగా మధుమేహం, థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. అందులో 174 మందికి వైద్య పరీక్షలు జరిపినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రాం అధికారి డా.పి.నవీన్, ఫార్మసి డిపార్ట్‌మెంట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.బాబా శంకర్‌రావు, వాలంటీర్స్ శాంతశ్రీ, సౌమ్య, చందన, దివ్యాన్ష, తన్వీర్, నీలిమ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో స్పోర్ట్స్ మిట్ బాలల దినోత్సవ వేడుకలు

★విద్యార్థులకు అంతర్గత నైపుణ్యాలు వెలికి లార్డ్స్ విద్యాసంస్థ చైర్మన్ సిద్ధల బీరప్ప




బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); బడంగ్ పేట్ లార్డ్స్ పాఠశాలలో పండిట్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు, స్పోర్ట్స్ మిట్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని విజేతలకు పతకాలు, మరియు అభినందన పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.... లార్డ్స్ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థి సంపూర్ణ వికాసానికి సరియైన శిక్షణ ఇస్తున్నామన్నారు.వైస్ చైర్మన్ మాట్లాడుతూ... విద్యార్థి అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి వారి పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించడంలో లార్డ్స్ స్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు.ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఎస్ ఎఫ్ ఏ (స్పోర్ట్స్ ఫర్ ఆల్) లో విజయకేతనం ఎగరేసిన విద్యార్థులను అభినందిస్తూ , పతకాలను, అభినందన పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అమితంగా అలరించాయి, ప్రిన్సిపాల్ ఆర్. సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంఎంసిలోని అంబేద్కర్ నగర్ లో ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటి ప్రచారం. నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్లో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మహేశ్వరం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ చల్లా కవితా బాల్ రెడ్డి కాల నివాసులతో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి బారి మేజరిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల మాజీ వైస్ ఎం పీ పీ కందాల బాబు, మీర్ పేట్ కార్పొరేటర్లు చల్లా కవిత, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల మౌనిక , శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా జనరల్ ఎరుకల వెంకటేష్ గౌడ్ , కంటెస్టెంట్ కార్పొరేటర్ చల్లా సునీత, ప్రభాకర్ రెడ్డి, మీర్పేట్ మాజీ మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కంటెస్టెంట్ కార్పొరేటర్ ఆల శ్రీనివాస్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, పరుశురాం, కంటెస్టెంట్ కార్పొరేటర్ వెంకటేష్, కుమార్, సంతోష్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీదికాదు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (నవంబర్ 14): టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి వజ్రలింగంకు లేదని కిసాన్‌సెల్ చౌదరిగూడ మండల అధ్యక్షులు వెంకటనర్సింహారెడ్డి అన్నారు. వజ్రలింగం వ్యాఖ్యాలను ఖండిస్తూ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నాయకుల మెప్పుకోసం వజ్రలింగం నోటికొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వజ్రలింగంకు జీవితాన్ని ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని, కానీ నేడు ఆ పార్టీపైనే విమర్శలు చేసే స్థాయికి దిగజారాడన్నారు. గతంలో చెప్పుదెబ్బలు తిన్న వజ్రలింగం రేవంత్‌రెడ్డిని విమర్శించడం ఏమిటని, నీ స్థాయి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్‌అధ్యక్షులు జె.రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు చందునాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, అన్వర్, భీంరాజ్, తిరుమలేష్, చరణ్, పాత్లావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమం

– బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ – బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని షాద్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని 15వ వార్డులో సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మూర్తి, సురేందర్‌తోపాటు 60మందికిపైగా యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ పార్టీలో చేరినవారికి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. మరోమారు రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. పార్టీలో చేరినవారు తమ చుట్టుపక్కల వారిని చైతన్యం చేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ హామీలు ..

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి కసిరెడ్డి మాధవి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 14 : కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా గడప గడప కు కాంగ్రెస్ పార్టీ హామీలు గ్యారంటీ కార్డు పథకాలతో ఆమనగల్ పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, బిసి, మైనారిటీ డిక్లరేషన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి కసిరెడ్డి నారాయణ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలు అభివృాద్ధి చెందుతారన్నారు. ప్రజాస్వామ్య తెలంగాణ కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో జీవితాలు మారుతాయని కలలు కన్న యువతను ముఖ్యమంత్రి కేసీఆర్ అన్యాయం చేశారన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ప్రతిరోజు కండ్ల ముందు ఉండే నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి సోనియమ్మ రుణం తీర్చుకోవాలన్నారు. పది ఏళ్ల కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని ఆమె అన్నారు. అందుకే కారు పోవాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రచారం ఉద్ధృాఎతం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఉచిత విద్యుత్, రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టదారుకు పదిహేను వేల రూపాయలు, కౌలు రైతుకు 12000 జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. గృాఎహ జ్యోతి పథకం ద్వారా మహిళలకు 2 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500 అందిస్తామని అన్నారు. నియంత పాలన అంతమొందించేందుకు పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేసిన దినేష్ కు 1500రూ. జరిమాన విధించిన కమిషనర్

★మీర్పేట్ కమిషనర్ ఏ. వాణి రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); పట్టణ పారిశుధ్యం నిర్వహణలో బాగంగా రోడ్డుపై చెత్త వేసిన దినేష్ కు జరిమాన (1500రూ) విధించిన కమిషనర్ ఎ. వాణి రెడ్డి . మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు రోడ్డుపై మంగళవారం పట్టణ పరిదిలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ టి. రమేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎ. రాము, క్లర్కు ఎం.నరసింహ,ల తో కలసి కమిషనర్ వాణి రెడ్డి పర్యటించారు. పర్యటించి పెద్ద చెరువు ప్రాంతములో రోడ్డు పై చెత్త వేసిన దినేష్ కి రూ. 1500 జరిమానా విదించి ఇక ముందు చెత్త రోడ్డు ల పై వేయరాదని కౌన్సిల్లింగ్ ఇచ్చారు. ప్రజలు రోడ్డు ల పై చెత్త వేయరాదని పట్టణ పరిశుభ్రత పాటించుటకు విధిగా నగర పాలక సంస్థ కు సహకరించాలని కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం సి వివిద భాగాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు

## వివిధ పార్టీల నుంచి యువత కాంగ్రెస్ పార్టీలో చేరిక



బాలపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ 24 వ డివిజన్ లో జయశంకర్ కాలనీ వై యస్ ఆర్ కాలనీ లకు సంబంధించిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ 24వ డివిజన్ లో వివిధ కాలనీల నుంచి పలువురు నాయకులు నవారు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో మంగళవారం మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జి. లక్ష్మయ్య గౌడ్, వి.శంకర్, ఎస్. నరసింహ్మాగౌడ్, శ్రీధర్, వి.శ్రీనుచారి, పరమేష్ చారి, అనిల్ చారి, నరసింహ్మా , వెంకటేష్, డి.సుదీర్, కొల్లూరి మల్లికార్జున్, శశిధర్ రెడ్డి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వింగ్ యూత్ ప్రెసిడెంట్ నాగ నందేశ్వర్ కాంగ్రెస్ పార్టి తీర్థం పుచ్చుకున్నారు

★కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 14); నియోజకవర్గం బి ఆర్ ఎస్ వింగ్ యూత్ ప్రెసిడెంట్ పెద్ద బావి నాగనందీశ్వర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే. లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగిరింత నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బి.ఆర్.ఎస్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ పెద్దబావి నాగ నందీశ్వర్ రెడ్డి, మాసం పల్లి నాగేందర్ బాబు, భరత్ కన్న, భాను ప్రసాద్, భరత్, అభిషేక్ లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గుడెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సంజీవ రెడ్డి, మధుకర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడుకి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 14 : ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా నడిపి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న ద్విచక్ర వాహనా దారుడికి ఎల్బీనగర్ తొమ్మిదవ అదనవు కోర్టు జడ్జి హరీష రెండు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఆమనగల్ ఎస్సై బలరాం తెలిపారు. ఆమనగల్లు ఎస్సై బలరాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరంలో కోనాపూర్ గేటు దగ్గర గల మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కడ్తాల్ మండలం, నేరెళ్ల కోలు తాండ కి చెందిన కేతావత్ పిక్కు తన ద్విచక్ర వాహనం ను అతివేగంతో పాటు.అజాగ్రత్తగా నడిపి నడుచుకుంటూ వెళుతున్న ఆమనగల్లు పట్టణానికి చెందిన తోట రాములును ఢీకొన్నాడు. అతను మృాఎతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో అప్పటి సీఐ ఉపేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అదనవు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘు సాక్షుల ద్వారా సరైన ఆధారాలను కోర్టులో రుజువు చేశారు. ఇట్టి కేసుకు సంబంధించి వాదనలు పూర్తయిన తర్వాత సంబంధిత కోర్టు ఈ కేసులో ముద్దాయి అయినటువంటి కేతావత్ పిక్కు కి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు, రూ. 6500 జరిమానా విధించినట్లు ఎస్ఐ బలరాం తెలిపారు. కేసులో సాక్షులను ప్రవేశపెట్టినందుకు కృాఎషిచేసిన కోర్టు కానిస్టేబుల్ ను సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరాం అభినందించారు.

# ఇంటింటికీ ఆరు..కాంగ్రెస్ జోరు!

-రాజేంద్రనగర్‌లో అభివృద్ధి కంటే పది రెట్లు అవినీతి జరిగింది.!

-కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలపై ఇంటింటి ప్రచారంజిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 14):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ప్రజలంతా కాంగ్రెస్ కోసం ఎదురుచూస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుద్వేల్ పరిసర బస్తీలలో గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.చేయ్యి గుర్తుకు ఓటు వేసి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను గెలిపించాలని కోరారు. అనంతరం శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీకస్తూరి నరేందర్ ముదిరాజ్ నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి కోరని బాల్ రాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు,,కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు గ్యారంటీ లను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు ప్రతీ ఇంటికి ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని తెలిపారు.తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర పరిస్థితి మారలేదన్నారు.రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు అవుతున్నా యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కంటే పది రెట్లు ఎక్కువ అవినీతి జరుగుతుందన్నారు. సమస్యలన్నీ తీరాలంటే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు.పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.వచ్చే ఎలక్షన్లలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజేంద్రనగర్ ప్రజల సమస్యలన్నీ పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేఎస్ దయానంద్,పార్టీ నాయకులు నర్సింగరావు, నారాయణ,కోరని శ్యామ్, మన్నే నర్సింగరావు,ఉమామహేశ్వరి,అంశమ్మ,జాన్సీ,వినోద్ చారి ,పెండ్యాల శ్రీధర్,కోరని నరేందర్ ,కోరని కుమార్ ,నాగమణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

▶▶ శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం ▶▶ జల్ పల్లిలో ఎన్నికల ప్రచారంలో కెఎల్ఆర్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్14):మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి,బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ,చేయి గుర్తుకు ఓటు వేసి మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి సబిత ఇంద్రారెడ్డి అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు.మున్సిపాలిటీ లో రోడ్లు, డ్రైనేజీ లైన్లు సరిగ్గా లేక జనం అవస్థలు పడుతున్నారని అన్నారు.మళ్లీ సబితమ్మకు ఓటు వేస్తే ఇలాంటి పరిస్థితే నెలకొంటుందని గుర్తు చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు బస్నా రవికుమార్, జల్ మల్లీ మున్సిపాలిటీ అధ్యక్షులు అహ్మద్ భామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ, యూసుఫ్ ఖాద్రి, జహంగీర్, మల్లు, సాయిలు, వెంకటేష్, బాలయ్య, రాజు, నరసింహ,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో బీజేపీ గెలుపు ఖాయం : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి తో కల శ్రీనివాస్ రెడ్డికి గెలుపు ఖాయమని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నార్సింగ్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీకి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం చేస్తున్న సేవలకు చాలామంది ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని వెల్లడించారు. ముఖ్యంగా దేశంలోని రూ.80 కోట్ల పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందించడం చాలా గొప్ప పథకమని అన్నారు. దీంతో పాటు ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఉచిత మరుగుదొడ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, ఇలా చెప్పుకుంటూ పోతే పందుల పథకాలు దేశం ప్రజల సంక్షేమం ప్రవేశపెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని సూచించారు. ఇలాంటి పథకాలను చూసి నార్సింగి మున్సిపాలిటీలో ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిలభారత సహకార వారోత్సవాలు



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14): అఖిలభారత సహకార వారోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం సహకార సంఘం జెండాను సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సహకార వ్యవస్థ, పరపతిని గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కొరివి యశోద, పొట్టి ఆనంద్, సాధ పాండురంగారెడ్డి ,గానుగుపేట అంజమ్మ, నాయకులు మన్నే జయేందర్, రామచంద్రారెడ్డి, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరి రెడ్డి, సీనియర్ అధికారి రాములు చారి, కాల మహేష్, శంకర్ పర్వతాలు, కీర్తన, మహేష్, రాకేష్ ,ఆంజనేయులు, జ్యోతి, బ్యాంకు సిబ్బంది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ బీఆర్ఎస్ కంచు కోటకు బీటలు

● ఇంటింటికి బిజెపి ప్రచారం ● భారీ మెజార్టీతో బిజెపిని గెలిపించాలిసామ నరేందర్ రెడ్డి



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 14):బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మితే మనం మోసపోతామని రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు సామ నరేందర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగామంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ శివరాంపల్లి బస్తీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఓటర్లలను అభ్యర్థించారు.కమలం పువ్వుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీలో కుర్చీల కొట్లాట తప్ప ప్రజల బాగుకోసం పనిచేసే నాయకులు లేరని ఎద్దేవా చేశారు.గత మూడు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్లక్ష్యం మూలంగానే రాజేంద్రనగర్ లో అభివృద్ధి కుంటిపడిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే ప్రస్తుతం కనిపిస్తోందని, టీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయ మన్నారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ జీ,సోల్కర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజేశ్వర్, మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,ఇంద్రారెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం చేస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ బీజేఎంసీలో

### ప్రచారం చేసిన మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8 వ వార్డు బండ్లగూడ జాగీర్ ఓల్డ్ విల్లేజ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. రాబోయేఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, కార్పొరేటర్లు అస్లాంబిన్ అబ్దులా, చంద్రశేఖర్, సాగర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బొర్ర రాందాసు, కోఆప్షన్ సభ్యులు – జగదీష్, సినియర్ నాయకులు పాపయ్య యదవ్, నాగరాజు, రాజీ రెడ్డి, అగ్రికల్చర్ మర్కెటింగ్ డైరెక్టర్స్ సాయి బాబా, రాజు, యూత్ ప్రెసిడెంట్ మల్లేశ యదవ్, విలెజ్ ప్రెసిడెంట్ సుందర్ గౌడ్, సంపత్, సాదిక్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు చేగురి రాజు, విష్ణు వర్దన్ రెడ్డి, సుమన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశ్ గౌడ్, గుడెపు రవీందర్,కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదర్ ఉత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామంలో ఘనంగా సదర్ ఉత్సవాలు పాశం కుమార్ యాదవ్ నిర్వహించారు. సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సదర్ ఉత్సవాలో దున్నపోతుల విన్యాసాలను చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టడుగువర్గాల్లో ఆనందం నిండాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి

★పల్లుగుతాండ గ్రామపంచాయతిలో ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ★ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లా డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య ★కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హనుమాన్ ఆలయంలో పూజలు ★కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలు వివరించిన ఏర్పుల



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): అట్టడుగువర్గాల్లో ఆనందం నిండాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. ఏకపక్ష విధానాలతో ప్రజలకిచ్చిన హామిలను విస్మరించిన నియంత పాలకులకు ఈ ఎన్నికల్లో ప్రజలంతా ఒక్కటై తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం ఉమ్మడి ఆర్కపల్లి గ్రామపంచాయతి పరిధిలోని పల్లుగుతాండ గ్రామపంచాయతిలో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ఏర్పుల బిక్కయ్య, మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్ లతో కలిసి ఉమ్మడి డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాండ నాయకులు, కాంగ్రెస్, యువజన



కాంగ్రెస్ నాయకులతో కలిసి తాండ ముఖద్వారం వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాండలోని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి సభ వేదికగా జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటువేయాలని ఏర్పుల జంగయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేరావత్ రమేష్‌నాయక్, కిషన్‌సింగ్, తాండవాసులు, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే సబ్బండవర్గాల సంక్షేమం

**– బిఆర్ఎస్ నియోజకవర్గ నేత ఉడుతల చలమందగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల వివక్ష మూలంగా అన్నివిధాలుగా వెనుకబాటుకు గురైన తెలంగాణను స్వరాష్ట్ర ఆవిర్భావ అనంతరం అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వందలాది వినూత్న సంక్షేమ పథకాలతో అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తూ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిందని బిఆర్ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ నేత ఉడుతల చలమందగౌడ్ అన్నారు. బడుగు, బలహీనవర్గాల నేతగా, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగానే కాకుండ గ్రామస్థాయిలో సర్పంచ్‌గా, జిల్లా స్థాయిలో బిసి కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలందించి ప్రజా సమస్యల పట్ల పరిపూర్ణమైన అనుభవం కలిగిన బిఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్‌ను మరోమారు గెలిపించి కల్వకుర్తిని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన ప్రజలను కోరారు. మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చలమందగౌడ్‌తో పాటు మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, మార్కెట్‌కమిటి డైరెక్టర్ సురమల్ల సుభాష్, , రైతుసమన్వయసమితి గ్రామకమిటి అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్, వార్డుసభ్యులు పులికంటి మహేష్, నాయకులు హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలతో పాటు ఈ దఫా అధికారంలోకి వస్తే అమలుచేసే పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లేటి నర్సింహ్మా, నాగిళ్ల మహేష్, వడ్డెమోని యాదయ్య, బందెల జగన్, ఊరకుంట్ల వెంకటయ్య గౌడ్ , నేవూరి యాదయ్య, పాలకూర్ల అశోక్ గౌడ్, పల్లేటి చంద్రయ్య, చాట్ల శ్రీశైలం , పల్లేటి కుమార్, వడ్డెమోని శ్రీను, చాట్ల గోపాల్ , చాట్ల కృష్ణ , వడ్డేమోని హరికిషన్, పల్లేటి కృష్ణయ్య, పల్లేటి నర్సింహ్మా, పల్లేటి తిరుపతయ్య ,పల్లేటి శ్రీశైలం, వడ్డేమోని చింటూ, సురమళ్ళ జైపాల్, సురమళ్ళ రాందాస్,ఈర్ల ఓమేష్, పులికంటి శ్రీకాంత్ , చాట్ల రాజు, పులికంటి యాదయ్య, చాట్ల వెంకటయ్య, చాట్ల శంకర్, పోలె నర్సింహ్మా,బండ రమేష్, చాట్ల సురేష్, మేడ నర్సింహ్మా, తిరుగమల్ల లక్ష్మయ్య, చాట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతోనే నిరుపేదల జీవితాల్లో వెలుగులు

★కాంగ్రెస్ నేత ఆమనగంటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రాయన్‌పల్లిలో ముమ్మరంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): కాంగ్రెస్ ప్రభుత్వ హాంయంలోనే నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాయని మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నేత ఆమనగంటి రమేష్‌రెడ్డి అన్నారు. అవినీతి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నేత ఆమనగంటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలతో పాటు ఇటీవలే కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం రమేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రాయన్‌పల్లితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలంతా కాంగ్రెస్‌కు ఓటువేసి



గెలిపిస్తామని బాహాటంగా పేర్కొంటున్నారని, ప్రజల అండదండలతో తెలంగాణలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేయడం తథ్యమని, అదే విధంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరుగాంచిన కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు ఖాయమని ఆమనగంటి రమేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కె. రాజశేఖర్‌రెడ్డి, కసిరెడ్డి జగ్గారెడ్డి, కె. నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, గడుసు సురేష్, గడుసు దాసు, పడాల బాల్‌రాం, జి.లక్ష్మయ్య, ఎం. ముత్తయ్య, కె. హరిప్రసాద్, జి. సురేష్, జి. గౌతమ్, గడుసు తానయ్య (మేస్త్రీ) , ఎం. ముత్తయ్య, ఎం. కొండల్, ఎం. సురేష్, ఎం. శ్రీకాంత్, కె. రుక్మారెడ్డి, డి. రజినికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో బిజెపి గెలుపు ఖాయం

**మామిడిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో అందేలా ఆండాలు**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్14) : మహేశ్వరంలో బిజెపి గెల వడం ఖాయమని మహే శ్వరం నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ సతీమణి అందేలా అండాలు అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి గ్రామంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు పెరమోనీ సాయిలత, యాతం అనిత,ఆస్మా బేగం, ఆదిలా అనిత, దప్పు సునీత, కోట్ల అలివేలు ఆధ్వర్యంలో బిజెపి ఇంటిటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందేలా అండాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మితే మరో సారి మోస పోక తప్పదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కమలం పువ్వుకు ఓటు వేసి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోని,బడంగ్ పేట్ మున్సిపల్ బిజెపి మహిళా నాయకురాలు నివేదిత,మహిళా మోర్చ నాయకురాలు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్14):జల్ పల్లి మున్సిపాలిటీ నారాయణ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు వివిధ వేషాధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం గోపాల్ రెడ్డి,ఏజియం రవీంద్రబాబు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, ఏవో కృష్ణ, డిఎన్ రజిత, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ జీ.శివారెడ్డి**

## ప్రజలు బీఆర్ ఎస్ పార్టీనే విశ్వసిస్తున్నారు : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) : ప్రజలు బీఆర్ ఎస్ పార్టీని పూర్తి స్థాయిలో విశ్వ సిస్తున్నారని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ జీ. శివారెడ్డి అన్నారు. మంగళవారం వట్టి నాగులపల్లిలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ గెలుపుకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జీ.శివారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయమన్నారు. ప్రజలు బీఆర్ ఎస్ పార్టీని కోరుకుంటున్నారని, ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలే ఆయన గెలుపుకు సహకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ ఛైర్మన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, విష్ణు, గండిపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చారు

**– మద్యంతో యేటా రూ.11 – 40వేల కోట్ల ఆదాయం – ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సీఎం**

**– అందె బాబయ్యను గెలిపించండీ అభివృద్ధి నేను చూసుకుంటా – షాద్‌నగర్ సభలో ఈటెల రాజేందర్**





షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) : అమరుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ అధికారాన్ని చేపట్టాక తాగుబోతుల తెలంగాణ రాష్ట్రంగా మార్చారని బీజేపీ స్టార్ క్యాంపేనర్, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ అభ్యర్థి అందె బాబయ్యకు మద్దతుగా నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, మద్యం ద్వారా ప్రభుత్వానికి యేటా రూ.11వేల కోట్ల నుంచి రూ.40వేల కోట్ల వరకు ఆదాయం వస్తుందన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా మద్యం లైసెన్స్‌లు ఇస్తూ గ్రామాల్లో బెల్టు షాపులకు తెరలేపారన్నారు. ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న మద్యం దుకాణాల ద్వారా ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాల అమలుకు మద్యం ద్వారా ప్రభుత్వం నిధులు సేకరిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, బీజేపీతోనే ప్రజా పాలన సాధ్యమన్నారు. షాద్‌నగర్ గడ్డపై అందె బాబయ్యను గెలిపించే బాధ్యత మీరు తీసుకోవాలని, ఇక్కడి సంక్షేమం ప్రగతి తాను చూసుకుంటానన్నారు.

ఉద్యమ బిడ్డగా పాలమూరు గోస చూశా..

తెలంగాణ రాష్ట్రంకోసం సాగిన ఉద్యమంలో తాను ఉద్యమ బిడ్డగా పాలమూరు గోస చూశానని, ఉద్యమ సమయంలో ఇక్కడి జైళ్లల్లో గడిపిన అనుభవం ఉందని, ఈ ప్రాంత ప్రజల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. అవినీతి మరకలు అంటించి తనను వేధింపులకు గురి చేసి టీఆర్ఎస్ నుంచి బయటకు పంపిన సమయంలో అందె బాబయ్య తన వెంట నడిచాడని, ఆ సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పినా నమ్మిన సిద్ధాంతంకోసం తన వెంట వచ్చిన అందె బాబయ్యను ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు. నా జాతి బిడ్డ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి వేధింపులకు పాల్పడితే తాను మీ పార్టీలో ఎలా ఉంటామని లక్షల మంది ముదిరాజ్ బిడ్డలు తన వెంటనడిచారన్నారు. ఎన్నికల సమరంలో అంతిమ నిర్ణయం ప్రజలదేనని, బీరు బిర్యానీలు, డబ్బులు, మద్యంకు అమ్ముడుపోవద్దన్నారు. ఓటు అనే ఆయుధంతో సరైన తీర్పు ఇవ్వాలన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, కేసీఆర్ మన పెద్ద కొడుకు కాదు.. మేనమామ కాదన్నారు. పింఛన్లు ఇచ్చి పెద్ద కొడుకు, కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ ఇచ్చి మేనమామ అంటూ మాయమాటలు సృష్టిస్తున్నారని, మాటల గారడి వెంట పెద్ద ఆర్థిక కుంభకోణం దాగి ఉందన్నారు. బీసీలు అంటే రాహుల్‌గాంధీకి చులకన అని, బీజేపీ బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేలా బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తే బీసీల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడుతున్నారన్నారు. షాద్‌నగర్ బరిలో నిలిచిన ముదిరాజ్ బిడ్డ అందె బాబయ్యను ప్రజలు ఆదరించి గెలిపించుకొని ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో షాద్‌నగర్ పట్టణం కాషాయమయమైంది.

కుట్రలు సరికాదు: అందె బాబయ్య

బీజేపీ తరపున టిక్కెట్ ఎవరికి వచ్చానా కలిసి పని చేద్దామని గతంలో పార్టీలో పని చేసినవారు ఒప్పందం చేసుకున్నారని, కానీ బీసీ బిడ్డనైన తనకు టిక్కెట్ వస్తే అది జీర్ణించుకోలేక కుట్రలు చేస్తున్నారని బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నానని, తన సేవలను గుర్తించి బీజేపీ టిక్కెట్ ఇస్తే కొందరు కుట్రలు చేయడం భావ్యం కాదన్నారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి చూపిస్తామన్నారు. అదేవిధంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. అందె బాబయ్య వెంటే బీజేపీ ఉంటుందని, ఎవరెన్ని కుట్రలు చేసినా షాద్‌నగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహారెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, అంచె రాములు, దేపల్లి అశోక్‌గౌడ్, కమ్మరి భూపాలాచారి, చెంది మహేందర్‌రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, కురుమయ్య, చెట్ల వెంకటేష్, అశోక్, వంశీకృష్ణ, శ్రీధర్‌వర్మ, అందె రాజు, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం నియోజకవర్గం మరో పాతబస్తీ కాకుండా చూడాలి

**–బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్. – బీజేపీ అధికారంలోకి రాగానే స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ శ్రీరాములు యాదవ్ అందెల**



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 14):మహేశ్వరం నియోజకవర్గం మరో పాతబస్తీ కాకుండా ప్రతి ఒక్కరం చూడాలి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎఎన్నికల ప్రచారంలో భాగంగా తుక్కుగుడ మున్సపాలిటీల్లో సర్దార్ నగర్, తుక్కుగూడ, బాసవ్వాసవ్ గూడ, ఇమామ్ గూడ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు . ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ... పాతబస్తీ నుంచి ఓ వర్గాన్ని తెచ్చి డబుల్ బెడ్ రూమ్స్ నింపాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. బీజేపీ గెలిచిన వెంటనే ఇక్కడి స్థానికులకు విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాలు అందేలా తాను చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అక్కడే స్థానికులకు ఇస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే అశ్రీరాములు యాదవ్.ఈకార్యక్రమంలో కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ ఛైర్మన్ మధుమోహన్, అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, జీఎస్ కృష్ణాగౌడ్, ప్రజాప్రతినిధులు రాజమోనీరాజు, బాకీ విలాస్, బరిగెల రాజు, జాపాల సుధాకర్, పద్మ శివయ్య గౌడ్, ఎరుకల శివకుమార్, బోద యాదగిరిరెడ్డి, అశోక్, మహేందర్, రాజు, రాకేష్ గౌడ్, స్వామి గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ నాయక్ సహా బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీజేపీ నాయకులు చేరిక



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14): మహేశ్వరం మండలం హర్షగూడ తాండ బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో మంగళవారం గులాబీ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన వారిలో బీజేపీ ముఖ్య నాయకులు ఎన్ మధు, ఎన్. మల్లేష్, పెండ్యాల పవన్ కుమార్, సుధీర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,చూసి రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ గెలుపు తప్పనిసరి అన్నారు.కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత విద్యుత్‌శాఖ అధికారికి ప్రముఖుల నివాళులు

**★గుండెపోటుతో అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యుత్‌శాఖ విశ్రాంత ఏ.డి డాక్టర్ రాంరెడ్డి మృతి ★మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జడ్పిటిసి, ఎంపిపి, మాజీ ఎంపిపిలు, విద్యుత్‌శాఖ సిఎండి , వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యుత్‌శాఖ విశ్రాంత అధికారి, రైతుసమన్వయసమితి గ్రామాధ్యక్షులు డాక్టర్ గౌరవరం రాంరెడ్డి గుండెపోటుకు గురై సోమవారం అర్ధరాత్రి హైద్రాబాద్‌లోని ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన మృతదేహం మంగళవారం స్వగ్రామానికి చేరుకోవడంతో విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, మాడ్గుల జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, మాజీ ఎంపిపిలు జర్పుల జైపాల్‌నాయక్, సూధిని రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ సి.ఎం.డి గౌరవరం రఘుమారెడ్డిలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో అప్పారెడ్డిపల్లికి చేరుకొని రాంరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్రలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని పాడే మోశారు. డాక్టర్ రాంరెడ్డికి నివాళులర్పించినవారిలో గ్రామ సర్పంచ్ పల్లేటి పద్మయాదయ్య, మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, బిఆర్ఎస్ నాయకులు గౌని లాలయ్యగౌడ్, ఉడుతల యాదయ్యగౌడ్ , వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేసి అభివృద్ధి కి పట్టం కట్టండి

**●బిఆర్.ఎస్ ,బి.జే.పి లను బొందపెట్టి కాంగ్రెస్ తో జత కట్టండి.**

**● కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి**





తుర్కాయంజాల్,మేజర్ న్యూస్(నవంబర్ 14):83అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని,ప్రజలు బీఆర్ఎస్, బి.జే.పి లను బొందపెట్టి కాంగ్రెస్ తో జట్టు కట్టాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లా పూర్ మెట్ మండలం లోని బండ రవిరాల, తిమ్మాయి గూడం,చిన్న రావిరాల, గువ్వలేటి, బాచారం, గౌరెల్లి గ్రామాల్లో పార్టీ శ్రేణులతోకలిసిఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యంగా గ్రామంలోని మైనింగ్ జోన్ సమస్య.. స్థానికులకు ఇండ్లు.. పేదలకు ఇళ్ల పట్టాల సమస్యలు పరిష్కరించాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మీ సమస్యలు88 తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరంతుర్కయంజాల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు అనుచరులతో కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14):ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దంతోజు నరసింహ చారి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గెలుపుకు కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.